


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 349 పేజీలు : 8+8 ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి ఆదివారం 3 ఆగస్టు 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda

## ఎంతటి ఉద్యమానికైనా పూనుకుంటాం..

### పోలవరం, బానకచర్ల సంగతి తేలుస్తాం



**హైదరాబాద్ పెన్ పవర్:**శనివారం ( ఆగస్టు 2 ) నగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లో పర్యటించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బీఆర్ఎస్ ను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విలాసవంతమైన జీవితం కోసం అధికారంలోకి రాలేదని.. ప్రజాసమస్యలు తీర్చడమే తమ ఎజెండా అని అన్నారు. తెలంగాణవాదం పేరు చెప్పి నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో గద్దెనెక్కిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఒక్క ప్రాజెక్టు కూడా కట్టలేదని అన్నారు.సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ ఢిల్లీ వెళ్లారు కాబట్టి బనకచర్ల ఆగిందని... బీఆర్ఎస్, టిడిపి కూడబలికి తెలంగాణ ప్రజలపై కుట్ర పన్నుతున్నారని అన్నారు. గోదావరి కృష్ణ నదులపై గత కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులే తప్ప కొత్త ప్రాజెక్టులు కట్టలేదని... అలా కట్టి ఉంటే జలవివాదాలు వచ్చి ఉండేవి కావని... బనకచర్ల తెరపైకి వచ్చేదే కాదని అన్నారు భట్టి. ఆ దిశగా బీఆర్ఎస్ నాయకులు ఎందుకు ఆలోచించలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులకు రీ డిజైన్, దోపిడీ ఆలోచన తప్ప నీళ్లు పారించే ఆలోచన చేయలేదని అన్నారు. పదేళ్లలో చేపట్టిన ఏకైక ప్రాజెక్టు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును చిత్తశుద్ధితో పూర్తి చేయలేదని... పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసేందుకు

వివరాలు 2లో..

# పీపీపీ పద్ధతిలో....
# తెలంగాణ క్రీడా పాలసీ

- రాజకీయ జోక్యం తగ్గించేలా న్యూ స్పోర్ట్స్ పాలసీ
- దిశదశ లేకపోవడం వల్లే వ్యసనాల బారిన యువత
- క్రీడా పాలసీ విడుదలలో సీఎం రేవంత్రెడ్డి
- పలు సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రీడలను ప్రోత్సహించడం తమ ప్రభుత్వ విధానమని, క్రీడా విధానంలో రాజకీయ జోక్యాన్ని తగ్గించి క్రీడాకారుల స్ఫూర్తిని పెంపొందించేం దుకే రాష్ట్రంలో క్రీడా పాలసీని తీసుకువచ్చామని ముఖ్య మంత్రి రేవంత్రెడ్డి అన్నారు. తమ విజన్ 'డాక్యుమెంట్ తెలంగాణ రైజింగ్–2047'లో స్పోర్ట్స్ పాలసీని ఒక అధ్యాయంగా పెట్టామన్నామని చెప్పారు. ఇవాళ హైదరా బాద్ హెచ్ఐసీసీలో జరిగిన 'ఫస్ట్ ఎడిషన్ తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్'లో సీఎం పాల్గొన్నారు. పీపీపీ పద్ధతిలో తెలంగాణ నూతన క్రీడా విధానం తీసుకువచ్చామని.. కార్పొరేట్ రంగంలో సక్సెస్ రేటు ఉన్నవారు, క్రీడల్లో మెడల్స్ సాధించిన వారిని, స్పోర్ట్స్ యూనివర్సిటీ, వ్యవస్థ లను నిర్వహించిన అనుభవం కలిగిన వారిని క్రోడీకరించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక బోర్డును ఏర్పాటు చేసింద న్నారు. మంత్రి వాకిటి శ్రీహరి, 'ఒలింపిక్' పతక విజేత అభినవ్ బింద్రా, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) ఏపీ జితేందర్రెడ్డి, శాట్ చైర్మన్ శివసేనారెడ్డి తదితరులు హాజరైన ఈ కార్యక్రమంలో 'తెలంగాణ స్పోర్ట్స్ పాలసీ 2025' ను సీఎం విడుదల చేశారు. ఈ సందర్భంగా పలు సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది.

**క్రీడల్లోనూ తెలంగాణ పోరాట స్ఫూర్తి...**

ప్రభుత్వాలకు సరైన విధానాలు లేకపవడం వల్లే యువత వ్యసనాలకు బానిస అవుతున్నారని సీఎం చెప్పారు. ప్రభుత్వాలు క్రీడలను ప్రోత్సహించకపోవడం వల్లే మాదక ద్రవ్యాలు మన వైపు దూసుకువస్తున్నాయ న్నారు. పోరాట స్ఫూర్తి ఉన్న తెలంగాణ ప్రాంతం క్రీడల్లో రాణించాలని, ప్రపంచంతోనే పోటీ పడి దేశానికి గొప్ప పేరు తేవాలని నూతన క్రీడా పాలసీని తీసుకువచ్చాము న్నారు. పెళ్లిళ్లు చేసుకునే ఫంక్షన్ హాళ్లుగా లేదా సన్బర్న్ ఈవెంట్ చేసుకునే వేదికగా క్రీడామైదానాలు మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానానికి స్వస్తి పలకాలని స్పష్టమైన క్రీడా విధానాన్ని, స్పోర్ట్స్, యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేయాలనుకున్నట్లు వెల్లడించారు. ఎందరో గొప్ప గొప్ప క్రీడాకారులు

వివరాలు 2లో..

### పనిమనిషిపై అత్యాచారం కేసు..
## మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు



- రూ. 10 లక్షల జరిమానా విధిస్తూ ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు
- బాధితురాలికి రూ. 7 లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశం
- దోషిగా తేల్చిన ప్రత్యేక న్యాయస్థానం

పెన్ పవర్ డెస్క్:పనిమనిషిపై అత్యాచారానికి పాల్పడిన కేసులో మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు విధిస్తూ బెంగళూరు ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం తీర్పు వెలువరించింది. అంతేకాకుండా రూ. 10 లక్షల జరిమానా విధించింది. బాధితురాలికి రూ. 7 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది.

వివరాలు 2లో..

## కేసీఆర్, హరీశ్‌రావు ఒప్పందాల కారణంగానే బనకచర్ల



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత రాష్ట్ర సమితి నేతలు కేసీఆర్, హరీశ్‌రావు గత ప్రభుత్వంలో ఏపీతో చేసుకున్న ఒప్పందాల కారణంగానే బనకచర్ల ప్రాజెక్టు తెరపైకి వచ్చిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. సంగారెడ్డి జిల్లాలో రెండో రోజు జనహిత పాదయాత్ర కొనసాగుతోంది. ఉదయం జోగిపేట డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో కలిసి ఏఐసీసీ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, మహేశ్‌కు మార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ శ్రమదానం నిర్వహించారు.ఈ సందర్భంగా మహే శ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణకు రావా ల్సిన నీటి వాటాను కాపాడటమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. 42 శాతం బీసీల రిజర్వేషన్‌తో కవితకు ఎలాంటి సంబంధం లేదని..

వివరాలు 2లో..

## ఇలాగే కొనసాగితే.. హిమాచల్ కనుమరుగయ్యే ప్రమాదం ఉంది

- హిమాచల్‌లో నెలకొన్న పర్యావరణ సంక్షోభంపై సుప్రీంకోర్టు ఆందోళన
- జాగ్రత్తలు తీసుకోకపోతే రాష్ట్రం కనుమరుగయ్యే ప్రమాదం ఉందంటూ వ్యాఖ్య
- ఈ రుతుపవనాలతో రూ.1500 కోట్ల భారీ నష్టం
- వరదలు, కొండచరియలు విరిగిపడటంతో 88 మంది మృతి
- అడ్డూఅదుపూ లేని పట్టణీకరణే కారణమంటున్న నిపుణులు

పెన్ పవర్ డెస్క్:హిమాచల్ ప్రదేశ్‌లో నెలకొన్న పర్యావరణ సంక్షోభంపై భారత అత్యున్నత న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వాతావరణ మార్పులను అరికట్టడానికి, పర్యావరణాన్ని పరిరక్షించడానికి తక్షణమే కఠిన చర్యలు చేపట్టకపోతే, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం కనుమరుగయ్యే ప్రమాదం ఉందని సుప్రీంకోర్టు హెచ్చరించింది. రాష్ట్రంలో జరుగుతున్న పర్యావరణ విధ్వంసంపై ఇటీవల విచారణ సందర్భంగా ఈ కీలక వ్యాఖ్యలు చేసింది.

వివరాలు 2లో..




## పాతాళంలో దాక్కున్నా వదలం: పాక్‌కు ప్రధాని మోదీ తీవ్ర హెచ్చరిక

- పాతాళ లోకంలో దాక్కున్నా ఉగ్రవాదులను వదలం
- అవసరమైతే భారత్ కాళభైరవుడిలా మారుతుందని స్పష్టీకరణ
- 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైందని వెల్లడి
- పహల్గామ్ దాడికి ప్రతీకారం తీర్చుకున్నామని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:భారత్‌పై దాడి చేసే ఉగ్రవాదులు పాతాళ లోకంలో దాక్కున్నా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని ప్రధాని నరేంద్ర మోదీ పాకిస్థాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఉగ్రవాదాన్ని, అన్యాయాన్ని అణచివేసేందుకు అవసరమైతే భారత్ 'కాళభైరవుడి' రూపం దాలుస్తుందని స్పష్టం చేశారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ప్రపంచం

వివరాలు 2లో..

## రష్యాలో ఆగని భూకంపాలు

### భారీ భూకంపం, సునామీ హెచ్చరికలతో వణుకుతున్న కమ్చత్కా



- రష్యాలోని కమ్చత్కాలో ఆగని భూప్రకంపనలు
- కొన్ని రోజుల క్రితం 8.7 తీవ్రతతో భారీ భూకంపం
- తాజాగా శనివారం 5.4 తీవ్రతతో మరోసారి ప్రకంపనలు
- భారీ భూకంపం తర్వాత జారీ అయిన సునామీ హెచ్చరికలు
- స్థానికుల్లో తీవ్ర భయాందోళన, భవనాలకు నష్టం
- 'పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్'లో ఉండటమే వరుస భూకంపాలకు కారణం

వివరాలు 2లో..

## కాకా సింగరేణిని బతికించి లక్ష ఉద్యోగాలు కాపాడారు

**హైదరాబాద్ పెన్ పవర్:**పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని ఎంబి గార్డెన్ లో మంత్రి వివేక్ వెంకటస్వామి కి వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో సన్మాన సభ నిర్వహించారు. శనివారం జరిగిన ఈ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి వివేక్. నిరంతరం ప్రజలకు ఎలా సేవ చేయాలనేదే కాక తపన ఉండేదని.. అందుకే నిరుపేద ప్రజల గుండెల్లో గుడిసెల వెంకటస్వామిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. హైదరాబాద్ లో నిరుపేదలకు 70 వేల ఇండ్లు ఇచ్చిన ఘనత కాక వెంకటస్వామిది అని అన్నారు.సింగరేణి సంస్థ

వివరాలు 2లో..



## అణుబాబు పేలుస్తామన్న రాహుల్ గాంధీకి రాజ్‌నాథ్ సింగ్ కౌంటర్



- అణుబాంబు ఉందని రాహుల్ గాంధీ చెబుతున్నారన్న కేంద్ర మంత్రి
- దానిని వెంటనే పేల్చాలని ఎద్దేవా
- అదే సమయంలో తనకు హాని కలగకుండా చూసుకోవాలని హితవు

పెన్ పవర్ డెస్క్:ఓటర్ల విషయంలో అణుబాంబు పేలుస్తామన్న లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కౌంటర్ ఇచ్చారు. అణుబాంబు ఉందని రాహుల్ గాంధీ చెబుతున్నారని, దానిని వెంటనే పేల్చాలని ఆయన ఎద్దేవా చేశారు. అది పేలే సమయంలో దాని వల్ల తనకు హాని కలగకుండా చూసుకోవాలని సూచించారు. గతంలో భూకంపం అంటూ ఇలాగే హెచ్చరికలు జారీ చేశారని గుర్తు చేశారు. ఆ తర్వాత అది తుస్సుమని పేలిందని వ్యాఖ్యానించారు. రాజ్యాంగబద్ధమైన

వివరాలు 2లో..

### కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం కేసులో నాంపల్లి కోర్టు ఆదేశాలు..
## స్పందించిన కొండా సురేఖ



- ఈ దేశ న్యాయ వ్యవస్థపై తనకు అపారమైన గౌరవం ఉందన్న కొండా సురేఖ
- కేసులు, కొట్లాటలు తనకు కొత్తేమీ కాదన్న కొండా సురేఖ
- కాగ్నిజెన్స్ తీసుకోమని చెప్పడం సర్వసాధారణమే అన్న మంత్రి

**హైదరాబాద్ పెన్ పవర్:**తనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం కేసులో నాంపల్లి కోర్టు ఆదేశాలపై మంత్రి కొండా సురేఖ స్పందించారు.

వివరాలు 2లో..




## దానం నాగేందర్ కు కష్టాలు తప్పవా? న్యాయనిపుణులు ఏమంటున్నారు?

బీఆర్ఎస్ నుంచి గెలిచి పార్టీ మారి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిపై అనర్హత కత్తి వేళ్లాడుతుంది. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. స్పీకర్ కూడా దీనిపై స్పందిస్తూ పార్టీని ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇస్తామని తెలిపారు. దీనిపై వారితో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. అయితే ఇప్పుడు పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలలో తొమ్మిది మంది పరిస్థితి వేరు. ఒక్కరి పరిస్థితి వేరుగా ఉంది. అందులో ముఖ్యంగా ఒకరికి మాత్రం అనర్హత వేటు పడే అవకాశం ఎక్కువగా ఉందని న్యాయనిపుణులు కూడా చెబుతున్నారు. అందుకే అందరి వేళ్లు ఆయన వైపు చూపుతున్నాయి.

**శాసనసభ ఎన్నికల్లో...**

2023 లో జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో గెలిచిన వారిలో మొత్తం పది మంది ఎమ్మెల్యేలు ఆ పార్టీని వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు అప్పటి కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి సమక్షంలో పార్టీ కండువాను కూడా కప్పుకున్నారు. వీరంతా కాంగ్రెస్ పార్టీలో అధికారికంగా చేరకపోయినా వారికి మద్దతుదారుగా నిలిచారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే ఎం. సంజయ్ కుమార్, రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ లు బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎన్నికై కాంగ్రెస్ పార్టీలో చేరారు.

**పార్లమెంటుకు పోటీ చేసి...**

అయితే ఈ పది మందిలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పరిస్థితి మాత్రం అనర్హత విషయంలో ఒకింత సీరియస్ గానే కనపడుతుంది. ఎందుకంటే మిగిలిన ఎమ్మెల్యే లందరూ కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పార్టీ కండువాను మాత్రమే కప్పుకున్నారు. అది పక్కన పెడితే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాత్రం బీఆర్ఎస్ గుర్తుపై ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలిచి 2024 లోజరిగిన పార్లమెంటు ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. దీంతో దానం నాగేందర్ మాత్రం అడ్డంగా దొరికిపోయినట్లయింది. ఎందుకంటే ఎంపీ ఎన్నికల్లో అధికారికంగా పోటీ చేయడంతో ఆయనపై అనర్హత వేటు పడుతుందని అంటున్నారు. దానం మాత్రం వేటు నుంచి తప్పించుకోలేరని న్యాయనిపుణులు చెబుతున్నారు. మరి స్పీకర్ నిర్ణయం ఎలా ఉంటుందన్నదానిపై ఉత్కంఠ నెలకొంది.

# పీపీపీ పద్ధతిలో.... తెలంగాణ క్రీడా పాలసీ

- మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ నుంచే ఉన్నారని, అజారుద్దీన్, వీవీఎస్ లక్ష్మణ్, సిరాజ్, నిఖత్ జరీన్, దీప్తి మనవాళ్లేనన్నారు. చదువుల్లోనే కాదు.. క్రీడల్లో నూ రాణించాలన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం వహించడం వల్లే మొన్న జరిగిన ఒలింపిక్స్ గేమ్స్ చూశాక తాను స్వ ష్టంగా నిర్ణయించుకున్నానని, అందుకే కొత్త పాలసీ తీసు కొచ్చామన్నారు. 140 కోట్ల జనాభా ఉన్న ఈ దేశం ఒక్క గోల్డ్ మెడల్ కూడా తెచ్చుకోకపోవడం నిజంగా దేశానికి అవమానంగా ఇది భావిస్తున్నానని అన్నారు. ప్రపంచం తోనే పోటీ పదాలనుకుంటున్న భారత దేశం ఒలింక్ గేమ్స్ పతాకాల్లో 71వ స్థానంలో ఉండటం మనందరం ఆలో చించాల్సిన సమయమన్నారు. 2026లో ఖేలో ఇండియా ను తెలంగాణను నిర్వహించాలని కేంద్ర మంత్రిని రిక్వెస్ట్ చేశామని తెలిపారు.

**ఐదు ప్రధాన అంశాలతో రూపకల్పన: మంత్రి శ్రీహరి**

ఐదు ప్రధాన అంశాలతో తెలంగాణ క్రీడా పాలసీ రూప కల్పన చేశామని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. క్రీడల అభివృద్ధి. స్కిల్ డెవలప్మెంట్, మౌలిక సదుపాయలు ఈ పాలసీలో ఉంటాయన్నారు. రాష్ట్రంలో

పటిష్టమైన క్రీడా విధానాన్ని రూపొందించామని, పారదర్శకమైన జవాబు దారీతనం ఈ పాలసీలో ఉండబోతుందన్నారు. ముఖ్య మంత్రి దూరదృష్టితో గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. దేశంలోనే స్పోర్ట్స్ లో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాలన్నారు. గ్రామ స్థాయి క్రీడాకారులను వెలికి తీసి అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతామని చెప్పారు.

# కేసీఆర్, హరీశ్‌రావు ఒప్పందాల కారణంగానే బనకచర్ల

- మొదటి పేజి తరువాయి

. కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా ప్రవేశపెట్టి, దాన్ని అవలంబించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని చెప్పారు. దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా కులసర్వే జరిగింది తెలంగాణలో మాత్రమేనన్నారు. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ కారణంగానే అది సాధ్యమైందని పేర్కొన్నారు.

**కేసీఆర్ దోషి అని కాళేశ్వరం కమిషన్ తేల్చింది..**

భారత రాష్ట్ర సమితి అధినేత, మాజీ సీఎం కేసీఆర్ దోషి అని కాళేశ్వరం కమిషన్ తేల్చిందని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ప్రాజెక్టుల పేరుతో రూ.లక్షల కోట్లు వృథా చేశారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఇంజినీర్లు చెప్పించి కేసీఆర్ వినలేదని.. సొంత లాభం మాత్రమే చూసుకున్నారని పేర్కొన్నారు. తనకు ఇష్టం ఉన్న చోట ప్రాజెక్టు కట్టాలని కేసీఆర్ ఇంజినీర్లకు చెప్పారన్నారు. రెండే పిల్లర్లు కూలాయని అంటున్నారు... ఇది చిన్న విషయమా? అని ప్రశ్నించారు. ఈ–కార్ రేసు వ్యవహారంలో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అవినీతికి పాల్పడలేదా? అని ప్రశ్నించారు. ప్రజల సొమ్ము తిన్నవాళ్లు కక్కకతప్పదని వ్యాఖ్యానించారు.

# కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం కేసులో నాంపల్లి కోర్టు ఆదేశాలు..

- మొదటి పేజి తరువాయి

ఈ కేసుకు సంబంధించి కాగ్నిజెన్స్ తీసుకుని ముందుకు వెళ్లాలని నాంపల్లి కోర్టు స్పష్టం చేసిందని అన్నారు. ఈ దేశ న్యాయ వ్యవస్థపై తనకు అపారమైన గౌరవం ఉందని పేర్కొన్నారు. కేసులు, కొట్లాటలు తనకు కొత్తేమీ కాదని అన్నారు.తన జీవితమే ఒక పోరాటమని, ఏ కేసులోనైనా కోర్టు కాగ్నిజెన్స్ తీసుకోమని చెప్పడం సర్వసాధారణమే అని ఆమె అన్నారు. ఇది జరిగి రెండు రోజులయిందని, కానీ కొన్ని ఛానల్స్ తన కేసులో 'సంచలనం.. బిగ్ బ్రేకింగ్..' అంటూ వార్తలు రాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కొందరి ఉత్సాహం చూస్తుంటే తనకు చాలా ఆశ్చర్యంగా ఉందని ఆమె అన్నారు.కొండా సురేఖ అనే పేరు వినగానే కొంతమంది రిపోర్టర్లు తన కేసులో కోర్టు తీర్పు ఇచ్చిందని మీడియా, సోషల్ మీడియాల్లో రాస్తున్నారని ఆమె అన్నారు. ఇది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. అయితే చట్టం తన పని తాను చేసుకుని పోతుందని ఆమె పేర్కొన్నారు.

# కాకా సింగరేణిని బతికించి లక్ష ఉద్యోగాలు కాపాడారు

- మొదటి పేజి తరువాయి

BFRI లో కి వెళ్లినప్పుడు 400 కోట్ల రూపాయల ఇప్పించి సింగరేణి సంస్థ కాపాడిన ఘనత కాక ది అని అన్నారు.కాకా సింగరేణి బ్రతికించి లక్ష ఉద్యోగాలు కాపాడారని అన్నారు.

దేశ వ్యాప్తంగా కార్మికులకు పెన్షన్ విధానాన్ని అమలు చేసింది కాక ఘనతే అని.. కార్మికులు,బీద ప్రజల కోసమే ఆలోచించే వ్యక్తి కాక...ఆయన అడుగు జాడల్లో నడుస్తున్నామని అన్నారు. ఎంతో మంది నిరుపేదలకు కాక ఫౌండేషన్,విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సహాయ సహకారాలు అందించామని.. తెలంగాణ ఉద్యమ సమయంలో నాకు మంత్రి పదవి ఇస్తా అఫర్ చేశారు కానీ.. నేను తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడానని అన్నారు. 300 మంది ఆత్మ బలిదానాలు తో తెలంగాణ ఏర్పడిందని అన్నారు మంత్రి వివేక్.

అమరులకు ఒక్కొకరికి లక్ష రూపాయలు ఇచ్చామని.. పెద్దపల్లిలో తాను ఎంపీ గా ఉన్నపుడు 700 కోట్ల రూపాయలతో త్రాగు నీటి అవసరాలు తీర్చామని.. రోడ్లు,డ్రైనేజ్ లు వేశామని అన్నారు మంత్రి వివేక్. ఎంపీ గా ఉన్నపుడు పెద్దపల్లి అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడ్డానని.. మూతపడ్డ రామగుండం %=ఖీజూ% నీ రీ ఓపెన్ చేయడం కోసం ఎంతో కృషి చేశానని అన్నారు.మోదీ గాలి ఉన్నపుడు కూడా పెద్దపల్లి లో కాంగ్రెస్ గెలిచిందని.. మన పెద్దపల్లి చుట్టు ఉన్న పార్లమెంట్ పరిధిలో బిజెపి గెలిచిందని అన్నారు.

గడ్డం ఫ్యామిలో లో అవినీతి ఉండదని.. ఆ ఆలోచన కూడా రాదని.. సేవ చేయడమే తమ లక్ష్యమని అన్నారు. రేవంత్ రెడ్డి గారు తనపై నమ్మకం ఉంచి మైనింగ్ శాఖ ఇచ్చారని.. తాను వచ్చాక ఇసుక మాఫియా అణిచివేశామని అన్నారు. ఇసుక దందా లు చేస్తే కేసులు పెట్టాలని ఆదేశాలిచ్చానని అన్నారు. ఎంపీ వంశీ పై కూడా బాధ్యత ఉందని.. దాని కోసం నిరంతరం పనిచేస్తారని అన్నారు. దేశం లోనే అత్యధికంగా ట్రైన్ హాల్టింగ్స్ ఇచ్చిన ఏకైక ఘనత తమకే దక్కుతుందని అన్నారు.

# ఎంతటి ఉద్యమానికైనా పూనుకుంటాం..

- మొదటి పేజి తరువాయి

సర్కార్ కృషి చేస్తోందని అన్నారు.గోదావరి నదిపై బీఆర్ఎస్ హయాం లో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగి, కూలిపోయిందని... వృథాగా సముద్రంలోకి పోతున్న నీటిని వాడుకునేందుకు బనకచర్ల కడుతున్నామని ఏపీ ప్రభుత్వం తప్పుదోవ పట్టించే పనులు చేస్తోందని అన్నారు.తెలంగాణ వాదం పేరుతో గద్దెనెక్కి నీళ్లు రానీయలేదని.. నిధులు దోపిడీ చేసి ప్రజాస్వామ్యాన్ని బిఆర్ఎస్ కూని చేసిందని మండిపడ్డారు భట్టి. మా నీళ్ళు మాకు దక్కేవరకు మా ప్రాజెక్టులు పూర్తయ్యే వరకు బనకచర్ల జరగనియ్యమని అన్నారు. ఎంతటి ఉద్యమానికైనా పూనుకుంటామని.. పోలవరం, బనకచర్ల సంగతి తేలుస్తామని అన్నారు. తెలంగాణ ప్రజలను కాపాడుకుంటామని అన్నారు. ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాల్లో రెండు లక్షల జనం మునిగిపోకుండా ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టులు కట్టాలని... లేదంటే పోలవరం ఆర్డినెన్స్ కు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు భట్టి.

# ఇలాగే కొనసాగితే.. హిమాచల్ కనుమరుగయ్యే ప్రమాదం ఉంది

- మొదటి పేజి తరువాయి

ఈ రుతుపవన కాలంలో హిమాచల్ ప్రదేశ్ ప్రకృతి ప్రకోపానికి తీవ్రంగా నష్టపోయింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో హిమాలయ ప్రాంతం అతలాకుతలమవుతోంది. ఈ విపత్తుల కారణంగా ఇప్పటివరకు రాష్ట్రంలో సుమారు 88 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 35 మంది గల్లంతయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 1,300కు పైగా ఇళ్లు దెబ్బతిన్నాయి. ఈ ప్రకృతి వైపరీత్యాల వల్ల రాష్ట్రానికి దాదాపు రూ.1500 కోట్ల మేర ఆర్థిక నష్టం వాటిల్లినట్లు అంచనా. రోడ్లు, విద్యుత్ లైన్లు వంటి కీలక మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.హిమాచల్‌లో విపత్తుల తీవ్రత పెరగడానికి మానవ తప్పిదాలే ప్రధాన కారణమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా అడ్డూఅదుపూ లేని పట్టణీకరణ, విచక్షణారహితంగా అడవుల నరికివేత, పటిష్ఠమైన ప్రణాళికలు లేకుండా చేపడుతున్న నిర్మాణాల వల్లే పర్యావరణ సమతుల్యత దెబ్బతిని, విపత్తుల ప్రభావం అధికమవుతోందని వారు విశ్లేషిస్తున్నారు.

ఈ నేపథ్యంలో వాతావరణ మార్పులకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని, సుస్థిర అభివృద్ధి ప్రణాళికలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సుప్రీంకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ఇప్పటికైనా మేల్కొని సరైన చర్యలు తీసుకోకపోతే హిమాచల్ ప్రదేశ్ పర్యావరణ స్థిరత్వానికే కాకుండా, అక్కడి ప్రజల భద్రత, జీవనోపాధికి కూడా ముప్పు తప్పదని హెచ్చరించింది.

# రష్యాలో ఆగని భూకంపాలు

రష్యాలోని కమ్చత్కా ద్వీపకల్పంలో భూకంపాల ప్రకంపనలు కొనసాగుతున్నాయి. కొన్ని రోజుల క్రితం 8.7 తీవ్రతతో సంభవించిన భారీ భూకంపం, సునామీ భయాలను రేకెత్తించిన విషయం మరవక ముందే, శనివారం నాడు అదే ప్రాంతంలో మరోసారి భూమి కంపించింది. ఈ వరుస ఘటనలతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

వివరాల్లోకి వెళితే, జులై 30న కమ్చత్కా తీరంలో శక్తివంతమైన భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 8.7గా నమోదైనట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే (యూఎస్జీఎస్) ధ్రువీకరించింది. తొలుత భూకంప తీవ్రతను 8.0గా అంచనా వేసినప్పటికీ, తాజా సమాచారం ఆధారంగా దానిని 8.7కు సవరించారు. పెట్రోపావ్లోవ్స్క్-కమ్చత్స్కీ నగరానికి ఆగ్నేయంగా 125 కిలోమీటర్ల దూరంలో, సముద్ర గర్భంలో 19.3 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు.ఈ భారీ భూకంపం కారణంగా పసిఫిక్ మహాసముద్రంలోని పలు ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. రష్యా, జపాన్ తీర ప్రాంతాలను మూడు గంటల్లో సునామీ అలలు తాకే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. దీంతో అప్రమత్తమైన యంత్రాంగం తీర ప్రాంత ప్రజలను సురక్షితమైన, ఎత్తైన ప్రదేశాలకు తరలివెళ్లాలని సూచించింది. భూకంపం కారణంగా భవనాలు తీవ్రంగా కంపించడంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఫర్నిచర్ దానంతట అదే కదులుతున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. పలుచోట్ల భవనాలకు, మౌలిక వసతులకు నష్టం వాటిల్లినట్లు స్థానిక నివేదికలు వెల్లడించాయి.

ఈ ఘటన జరిగిన కొద్ది రోజులకే, శనివారం (ఆగస్టు 2) జీఎంటీ కాలమానం ప్రకారం ఉదయం 11:06 గంటలకు అదే ప్రాంతంలో మరో భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.4గా నమోదైనట్లు జర్మనీకి చెందిన జీఎఫ్జెడ్ జియోసైన్సెస్ రీసెర్చ్ సెంటర్ వెల్లడించింది. ఇది భూమికి 10 కిలోమీటర్ల లోతున సంభవించినట్లు పేర్కొంది. ప్రపంచంలో అత్యంత చురుకైన టెక్టోనిక్ జోన్లలో ఒకటైన 'పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్' ప్రాంతంలో కమ్చత్కా ఉండటమే ఈ వరుస భూకంపాలకు ప్రధాన కారణమని భూగర్భ శాస్త్రవేత్తలు వివరిస్తున్నారు.

# పాతాళంలో దాక్కున్నా వదలం: పాక్‌కు ప్రధాని మోదీ తీవ్ర హెచ్చరిక

- మొదటి పేజి తరువాయి

భారతదేశ రుద్ర రూపాన్ని చూసిందని ఆయన వ్యాఖ్యానించారు. శనివారం తన పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసిలో ఏర్పాటు చేసిన భారీ సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని గుర్తుచేసుకుంటూ, ఆ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రతీకారం తీర్చుకుంటానని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నానని తెలిపారు. మహాదేవుని ఆశీస్సులతో 'ఆపరేషన్ సిందూర్' విజయం సాధించిందని, ఈ విజయాన్ని కాశీ విశ్వనాథుని పాదాల చెంత సమర్పిస్తున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా విపక్షాలపై ప్రధాని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని దేశంలోని కొందరు జీర్ణించుకోలేకపోతున్నారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేయడం చూసి కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు కన్నీళ్లు పెట్టుకుంటున్నాయి. మన సైనికుల విజయాన్ని వారు ఓర్వలేకపోతున్నారు" అని ఆరోపించారు. ఉగ్రవాదులను ఏరివేయడానికి ఫలానా రోజు ఎందుకు ఎంచుకున్నారని ప్రశ్నించడం మన సైన్యాన్ని, అమరవీరులను అవమానించడమేనని మోదీ పేర్కొన్నారు.

ఈ ఆపరేషన్‌లో 'మేడ్ ఇన్ ఇండియా' ఆయుధాల శక్తిని ప్రపంచం చూసిందని మోదీ అన్నారు. ముఖ్యంగా బ్రహ్మోస్ క్షిపణుల కారణంగా పాకిస్థాన్ నిద్రలేని రాత్రులు గడుపుతోందని తెలిపారు. త్వరలో ఈ క్షిపణులను ఉత్తరప్రదేశ్‌లోనే తయారు చేయనున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తులో పాకిస్థాన్ మరోసారి దుస్సాహసానికి పాల్పడితే, యూపీలో తయారైన క్షిపణులే ఉగ్ర స్థావరాలకు సమాధానం చెబుతాయని హెచ్చరించారు. ఇది కొత్త భారత్ అని, మహాదేవుణ్ణి పూజించే ఈ దేశం, అవసరమైనప్పుడు కాళభైరవుడిగా మారడానికి వెనుకాడదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# అణుబాబు పేలుస్తామన్న రాహుల్ గాంధీకి రాజ్‌నాథ్ సింగ్ కౌంటర్

- మొదటి పేజి తరువాయి

ఎన్నికల సంఘాన్ని ఉద్దేశించి ప్రతిపక్ష నేత చేసే వ్యాఖ్యలు సరికాదని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం చేపట్టింది. అనంతరం ముసాయిదా ఓటరు జాబితాను ఈసీ విడుదల చేసింది. ఈ ప్రక్రియను రాహుల్ గాంధీ మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నారు.

# 12 వ వార్డు నెహ్రూ నగర్ లో చౌకధరల దుకాణం




- ప్రారంభించిన: ఎమ్మెల్యే వెలగపూడి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు2:** జీవీఎంసీ12 వార్డు సెక్టర్ 3 లీలా సుందరయ్య నగర్,దుర్గా నగర్ మరియు నెహ్రూ నగర్ గ్రామాల ప్రజలుకు చౌక ధరల దుకాణం అందుబాటులోకి తీసుకువచ్చి ప్రారంభించిన ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు.ప్రతి ఇంటికి రేషన్ సరఫరా నిలిపివేసిన అనంతరం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చేందుకు చౌక ధరల దుకాణాల సవరణ ప్రక్రియ ప్రారంభించింది దానిలో భాగంగానే స్థానిక ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లి రేషన్ సరుకులను తీసుకునే సమయంలో పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు స్థానిక ప్రజల అభ్యర్థనలు మేరకు నెహ్రూ నగర్ లో చౌక ధరల దుకాణం ప్రారంభించడం జరిగిందని.గతంలో టి ఐ సి పాయింట్ ప్రాంతం అలాగే 11వ వార్డులో ముస్తఫా కాలనీ, బాలాజీ నగర్, డ్రైవర్స్ కాలనీ ప్రాంతాలకువెళ్లి రేషను తీసుకురావడానికి ప్రజలు నానాఇబ్బంది పడుతుండే వారని.ఈ విషయాన్ని విశాఖ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు.ద్వారా స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబుకు తెలుపుగా వెంటనే స్పందించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ షాపు మార్పుచేయడం జరిగిందని, ఇందులో భాగంగా డిపో నెంబర్ 221 సెక్టర్ 3 లో మ్యాపింగ్ అయ్యిందని వెంటనే 221 డిపోను సెక్టార్ 3 లో ఏర్పాటు చేసుకోవాలని డిపో డీలర్ ను ఆదేశించడం జరిగిందని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఒమ్మి సన్యాసిరావు. మాట్లాడుతూ సెక్టార్ 3 ప్రజల యొక్క చిరకాల కోరిక కూటమి ప్రభుత్వంలో నెరవేర్చడం జరిగిందన్నారు.కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు గాడి సత్యం, విశాఖ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు,వార్డు ఉపాధ్యక్షులు గోపాల్, నెహ్రూ నగర్ అధ్యక్షులు శీరెడ్డి అప్పారావు.రవి,బాల, నాగరాజు, తిమోతి. బసవదేముళ్లు, పందిరి నర్సింగు, రాపర్తి గణపతి, గోపల్లి రామకృష్ణ, శంకర్రావు. మల్లేశ్వరరావు,ఈశ్వరరావు .సాగర్,దాసు, షారోని,లక్ష్మి మూడడ్ల రమ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు లేని పాఠశాలలకు ఉపాధ్యాయులను నియమించండి

- మీకోసం కార్యక్రమంలో ఫిర్యాదు చేసిన ఎంపీపీ బోయిన కుమారి



**గూడెం కొత్త వీధి పెన్ పవర్ ఆగస్టు 2:** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గూడెం కొత్త వీధి మండలంలో 31 పాఠశాలలకు ఉపాధ్యాయులు నియమించలేదని దీనివలన ఆ ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు లేక చదువుకోటానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గూడెం కొత్త వీధి ఎంపీపీ బోయిన కుమారి శుక్రవారం అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో జరిగిన మీకోసం కార్యక్రమంలో అల్లూరి జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేయడం జరిగింది.గూడెం కొత్తవీధి మండలంలోని గుమ్మిరేవుల సర్పంచ్ కమలమ్మ ఎంపీపీ బోయిన కుమారి పాడేరు వెళ్లి ఉపాధ్యాయుల నియామకంపై ఫిర్యాదు చేశారు. మండలంలోని అత్యధిక శాతం పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకం జరగకపోవడం వలన ఆ ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థులు సరైన విద్య అందటం లేదని దీనివలన తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని,ఈ విషయంపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుని వెనువెంటనే పాఠశాలలకు ఉపాధ్యాయులను నియమించాలని లేదా ఆ పాఠశాలలకు ప్రత్యేక వాలంటీరులైన నియమించి విద్యార్థిని విద్యార్థులకు విద్యా బోధన జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ బోయినకుమారి కోరారు.

# వైయస్సార్సీపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గా చొక్కర శేఖర్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం ఆగస్టు 2:** వైఎస్ఆర్సిపి జిల్లా రాష్ట్ర పరిధిలో వివిధ విభాగాల అనుబంధ కమిటీలను పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో పార్టీ అధిష్టానం శుక్రవారం అభ్యర్థులను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.విశాఖ తూర్పు నియోజకవర్గం 12 వ వార్డు నుండి పార్టీ సీనియర్ నాయకుడు చొక్కర శేఖరును బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గా అధిష్టానం నియమించింది.

# వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాదం వితరణ




**గాజువాక : పెన్ పవర్ , ఆగస్టు 02:** జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో ఆలయ సేవకులు వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాదం వితరణ జరిగినది. ముఖ్య అతిథులు చేతులు మీదుగా అన్న ప్రసాదం వితరణ జరిగినది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామిని కొలిచిన వారికి కోరిన కోరికలు ఏడు వారాలు స్వామివారి దీక్షలు చేసి స్వామి వారి దీక్ష చేసినవారికి స్వామివారి నిదర్శనం ఉంటుందని అన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి శ్రీనివాసా ఆచార్యులు, తాతాచార్యులు పర్యవేక్షణలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించారు. శ్రావణమాసం లక్ష్మీదేవి పూజ కార్యక్రమంలో పాల్గొనే భక్తులు ఆలయ కమిటీ వారిని సంప్రదించవలసిందిగా కోరడమైనది.ఈ కార్యక్రమంలో పెంటకోట రాజు, కె. జానకి, సత్యవతి, హిమజ, చిట్టెమ్మ, చిన్నమ్మలు, ప్రభావతి, స్వాతి, పద్మ, కె. నాగమణి, డి.కనకదుర్గ, ఏ.లీల, ఎన్.రూపాదేవి, ఎన్ .పైడితల్లి, కర్రీ భవాని, కాంతమ్మ, ఆర్ .లత, కుమారి ఆలయ సేవకులు ఆలయ పోషకులు భక్తులు పాల్గొన్నారు.

# సూపరిపాలనలో తొలి అడుగు ఘనంగా నిర్వహణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు2:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇచ్చిన ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం భాగంగా శుక్రవారం అల్లూరు సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలంలోని దేవరాపల్లి పంచాయతీ, సాగులు, లక్కవరం, పెద్దపాడు, ఈత రెబ్బలు, మల్లీ, ఖర్చులు, తోకచిలక గ్రామాలలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు ఆధ్వర్యం వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 77 ప్రాజెక్టుల పునరుద్ధరణలో భాగంగా పోలవరం ప్రాజెక్టు, అమరావతి, స్టీల్ ప్లాంట్, ఫిషింగ్ హార్బర్లు, వ్యవసాయ సబ్సిడీలు మొదలైన ప్రధాన అంశాలపై ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. మొత్తం 9.34 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరినట్లు, 8.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించబడినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కుమారి, వైస్ సర్పంచ్ గుమ్మడి రాజబాబు, మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం కోల్పోయి తప్పిపోయిన తల్లి

- పి ఎం పాలెం పోలీస్ రెడ్ క్రాస్ సహకారం కొడుకు చెంతకు చేరిన తల్లి



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 2:** మతిస్థిమితం లేక దారి తప్పి తిరుగుతున్న విజయనగరం జిల్లా కొమరాడ గ్రామానికి చెందిన అసిరమ్మ గత నెల 27 న మధురవాడలో తన కుమారుని ఇంటి నుండి బయటకు వచ్చి దారి తెలియక తప్పిపోయి తిరుగుతున్న ఆమెను పీఎం పాలెం పోలీసులు గుర్తించి నగరంలో గల రెడ్ క్రాస్ సొసైటీ కి సమాచారం అందించారు. రెడ్ క్రాస్ సిబ్బంది పోలీసుల సహకారంతో పెందుర్తిలో గల ఓల్డ్ ఏజ్ కు తరలించారు. తల్లి కనిపించడం లేదంటూ తన తల్లికి మతిస్థిమితం లేదని పీఎం పాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.

విషయం తెలుసుకున్న పోలీసులు తన తల్లి క్షేమంగానే ఉందని పెందుర్తిలో ఓల్డ్ ఏజ్ హోమ్ ఉంచడం జరిగిందని అతని తీసుకుని వెళ్లి రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఆధ్వర్యంలో ఆమె కుమారుని నరసయ్య వివరాలు సేకరించి తల్లిని అతనికి అప్పగించారు.

తన తల్లి క్షేమంగా తన వద్దకు చేర్చినందుకు పీఎం పాలెం పోలీస్ సిబ్బందికి రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులకు అతను కృతజ్ఞతలు తెలియజేశారు.

# నల్లబిల్లి జలపాతంలో జారిపడి యువకుడు మృతి





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్ట్ 2:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దామనాపల్లి పంచాయతీ నల్లబిల్లి గ్రామంలోని జలపాతంలో పడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది.చింతపల్లికి చెందిన కంచర్ల అరవింద్(20) తన స్నేహితులైన సిరీస్ పల్లి కార్తీక్, విక్రమంతి హరీష్, మాతే మోహన్ రావు లతో కలిసి నల్లబెల్లి జలపాతానికి వెళ్లారు.ప్రమాదవశాత్తూ జలపాతంలో జారిపడి మృతి చెందాడని స్థానికులు తెలిపారు. మృతిచెందిన అరవింద్ పార్థివ దేహాన్ని స్థానిక గ్రామస్తుడు జలపాతం లోకి దిగి వెలికి తీశారు. గూడెం కొత్త వీధి ఎస్సై అప్పలసూరి సంఘటనా స్థలానికి చేరుకొని జరిగిన సంఘటనను గురించి ఆరా తీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అరవింద్ మృతితో చింతపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఆగస్టు 4న ఘనంగా ఎస్.జి. టాక్స్ తెలుగు యూట్యూబ్ ఛానల్ ప్రారంభోత్సవం.





ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు పంచకర్ల ,బండారు.
ఛానల్ వ్యవస్థాపకులు పైల శ్రీను.

**పరవాడ(పెన్ పవర్): ఆగస్టు 2:** సరికొత్త ఆలోచన విధానాలతో సామాజిక అంశాలతో కూడిన ఎస్.జి. టాక్స్ తెలుగు యూట్యూబ్ ఛానల్ ను ఈనెల 4వ తేదీ అనగా సోమవారం ఘనంగా ప్రారంభోత్సవం చేస్తున్నట్లు ఛానల్ వ్యవస్థాపకులు పైల శ్రీను, మేనేజింగ్ డైరెక్టర్ బండారు సోమునాయుడు శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు . పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, మాజీ మంత్రి మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన యూట్యూబ్ ఛానల్ ను ప్రారంభిస్తారని తెలిపారు. విద్యా, వైద్య, ఆరోగ్యం, ఆధ్యాత్మిక%శీ%, పర్యాటక, చారిత్రక, వినోదం, ప్రతిభ, సామాజిక సేవ, కలలు, రాజకీయ, ప్రాంతీయ, క్రీడలు, పారిశ్రామిక, కార్మిక, ఖగోళ అంశాలతో కూడిన అంశాలపై సరికొత్త ఆవిష్కరణలతో యూట్యూబ్ ఛానల్ లో ప్రసారం చేయనున్నట్లు తెలిపారు. ప్రేక్షకులకు సరికొత్త విషయాలు అందించాలనే ఉద్దేశంతో యూట్యూబ్ ఛానల్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పరవాడ సబ్ స్టేషన్ నుండి వెన్నెల పాలెం వెళ్లే రహదారిలో ఉన్న జగనన్న కాలనీలో యూట్యూబ్ ఛానల్ ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

# సెయింట్ జోసెఫ్ కాలేజీ ఫర్ ఉమెన్స్ లో ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు

- సెయింట్ జోసెఫ్ కాలేజీ ఫర్ ఉమెన్ ఏఐసీయుఎఫ్ రేంజర్స్ ద్వారా బ్రెస్ట్ ఫీడింగ్ అవగాహన కార్యక్రమం





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం ఆగస్టు2:** ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలలో భాగంగా నగరంలో గల సెయింట్ జోసెఫ్ కాలేజీ ఫర్ ఉమెన్స్ ప్రాంగణంలో నిర్వహించిన ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు అవగాహన కార్యక్రమాన్ని ఏఐసీయూఎఫ్ రేంజర్స్ అమెజాన్ ఇండియా, భారత్ మానవ హక్కుల మండలి రాష్ట్ర మహిళా కార్యదర్శి తల్లిపాలు ఇవ్వడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఏఐసీయూఎఫ్ విద్యార్థులను మహిళలు తల్లిపాలు ప్రాముఖ్యతను వివరిస్తూ,తల్లి పాలు ఇవ్వాలని సంకేతాలను తెలియపరచి వారిని ప్రోత్సహిస్తూ అందమైన స్కిట్ అనంతరం పోస్టర్ల రూపంలో తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ చాటి చెప్పారు. ఆధ్వర్యంలో నిర్వహించారు. తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలలో పాల్గొని అవగాహన కల్పించిన మహిళలకు విద్యార్థులకు పాఠం లో పాల్గొన్న వారందరికీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ అనుపమా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అంగన్వాడి ద్వారా 35 మంది గర్భిణీ స్త్రీలు పాలిచ్చే తల్లులకు పౌష్టికాహారం పంపిణీ,అమెజాన్ ఇండియా పిల్లలకుకిట్లనుపంపిణీచేశారు.
కార్యక్రమంలో శ్రీపూర్ణానంద్. డాక్టర్ హరిణి.డాక్టర్ పల్లవి. డాక్టర్ కోటేశ్వరరావు.డాక్టర్ మౌసామీ.తదితరులు పాల్గొన్నారు

# 11వ వార్డు లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ పంపిణీ



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 2:** విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు 11వ వార్డులో “ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్”లు మరియు కొత్త పెన్షన్లు సచివాలయం సిబ్బంది, సి.ఓ. అరుణ్ కుమార్ ,తో వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు,వార్డు ఇంచార్జ్ అచ్యుత్ రావు ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు.సచివాలయం సిబ్బంది బదిలీల కారణంగా పలు ప్రాంతాలలో పంపిణీ పెన్షన్లు కంపెనీలో జాబ్ కలిగిన రెండవ రోజుకూడా శత శాతం పెన్షన్లు పంపిణీ జరిగింది. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఎం. కృష్ణంరాజు, ఎం.అప్పారావు,మంగరాజు, సింహాద్రి శేఖర్, శ్రీను, సి.హెచ్. ఆదినారాయణ రాజు, కిషోర్ చిన్నారావు, కొల్లి ఎర్రాజీ రావు, అప్పారావు,పిట్ట దేవుడు, మహిళలు మజ్జి లక్ష్మి,లలిత, జ్యోతిర్మయి,మంగ, తదితరులు పాల్గొన్నారు,

# భూ కబ్జాదారుల నుండి మమ్మల్ని రక్షించండి

- మాకు ప్రాణ రక్షణ కల్పించాలంటూ హెూం శాఖ మంత్రి నివాసం ముందు ఆందోళన
- మాకు ప్రాణరక్షణ కల్పించాలంటూ భార్య భర్తల ఆవేదన



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, ఆగస్టు 02** :విశాఖపట్నం ఎం.వి.పి. కాలనీ లోని హెూమ్ శాఖామంత్రి వంగలపూడి అనిత నివాసం వద్ద సూరీ శెట్టి మల్లేష్ అరుణ్ కుమారి దంపతులు శనివారం కొందరి వైసిపి నాయకులు వలన ప్రాణభయం ఉందని వెంటనే మాకు ప్రాణ రక్షణ కల్పించాలంటూ ఆవేదన వెల్లబుచ్చారు. మాకు అచ్చుతాపురం మండలం హరిపాలెం ప్రాంతాములో 2012 లో 133 చదరపు గజాలు స్థలము కొనుగోలు చేశానని అయితే ఆ స్థలం లో ఇటీవల కాలంలో కొందరు వైసిపి నాయ కులు సరగడం ప్రసాద్ శరణం సన్యాసినాయు డు,సరగడం రామప్పలనాయుడు కంచి వేసి స్థలాన్ని కబ్జా చేశారని అడగడానికి వెళ్తే తమపై తప్పుడు కేసులు పెట్టి పోలీసులతో కుమ్మక్క యి మమ్మల్ని బెదిరించడమే కాకుండా మాపై దౌర్జన్యం చేస్తున్నారని అన్నారు. అయితే ఈ ముగ్గురు వ్యక్తులు తరచుగా భూకబ్జాలు చేస్తూ ప్రాంతంలో అందర్నీ భయభ్రాంతులను కొలుపు తూ రౌడీయిజం చేస్తున్నారని అన్నారు. ఇదే విషయమే విశాఖ జిల్లా కలెక్టర్కు స్థానిక పోలీస్ కమిషనర్ కు కూడా ఫిర్యాదు చేశామని అయి నా కూడా ఫలితం లేకుండా పోయిందని, నేను ఉపాధి రీత్యా ఉపాధి అవకాశాలు లేక ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నానని అయితే కోర్ట్ కెళ్ళి కోర్ట్ ఫీజులు కట్టుకోలేని స్థితిలో ఉన్నానని, మేము హెూం శాఖ మంత్రి వంగల పూడి అనిత ను శనివారం కలిసేందుకు వచ్చామని తెలిపారు. అయితే క్రమంలో హెూం శాఖ మంత్రి ఇతర ప్రాంతంలో పర్యటనలో ఉండడం తో స్థానిక పోలీసులు వారి వివరాలు నమోదు చేసుకున్నారు. సూరీ శెట్టి మల్లేష్ అరుణ్ కుమారి దంపతులకు మద్దతుగా నిలిచిన ఇండియన్ మహిళా ఫౌండేషన్ అధ్యక్షురాలు జివి ఎల్ పద్మ..సభ్యులు, ఆంధ్రప్రదేశ్ హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఇంటి ముందు తమకు న్యాయం చేయాలంటూ వచ్చిన సూరిశెట్టి మల్లేష్ అరుణకుమారి దంపతులకు ఇండియన్ మహిళా ఫౌండేషన్ అధ్యక్షురాలు జివి ఎల్ పద్మ మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈరోజు వైసీపీ నాయకుల రౌడీయిజం భూకబ్జాలు తరచుగా ఎక్కువయ్యా యని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అప్పటినుంచి ఈ తరహా సంఘటనలు జరగకుండా హెూం శాఖ మంత్రి ఎప్పటికప్పుడు సమీక్షలు జరుగుతున్నప్పటికీ కూడా ఇంకా కొన్ని ప్రాంతాలలో ఇతరహ సంఘటనలు జరగ డం బాధాకరమన్నారు. మల్లేష్ అరుణకు మారి దంపతులకు న్యాయం జరిగే వరకూ మేము మద్దతుగా నిలుస్తామని అన్నారు

## గాంధీనగర్ అంగన్వాడి సెంటర్లో ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 2**: ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా తూర్పు నియోజకవర్గం 11వ వార్డు గాంధీనగర్ అంగన్వాడి సెంటర్లో ఈనెల ఒకటి నుండి ఏడో తారీకు వరకు ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా గర్భిణీ స్త్రీలు బాలింతలు మహిళలకు తల్లిపాలు వాటి ప్రాముఖ్యత వివరిస్తూ అవగాహన కార్యక్రమాలునిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా ఐసిడిఎస్ సిపిడిఓ నీలిమ.ఏ సి డి పి ఒ శ్రీలత సూపర్వైజర్ విన్నిస్సా. పాల్గొని గర్భిణీ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు బాలింతలు తల్లిపాలు విషయంలో తీసుకోవలసిన మెలుకువలు జాగ్రత్తలు వివరిస్తూ తల్లిపాలు ప్రాముఖ్యతను తెలియజేశారు తల్లి బిడ్డకు కాన్పునిచ్చిన మొదటి ఆరు నెలల కాలంలో పిల్లలకు తల్లిపాలు త్రాగిపించడంవలన కలిగే ప్రయోజనాలను,పిల్లలలో రోగ నిరోధక శక్తి పెరిగే విధానాన్ని, మరి ముఖ్యంగా తల్లిపాలు పిల్లలకు ఇవ్వడం వల్ల తల్లి కి కలిగే ప్రయోజనాలు,తల్లికి బిడ్డకు మధ్య సత్సంబంధాలు మెరుగుపడతాయని,పాలు ఇచ్చే తల్లులు ఆరోగ్యం మెరుగుపడుతుందని అదే సమయంలో తల్లులు తీసుకోవలసిన పౌష్టిక ఆహారం బాలింతలు తీసుకోవలసిన పౌష్టిక ఆహారం,గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పౌష్టికాహారం పై అనేక విషయాలు ప్రస్తావిస్తూ పలు సూచనలు చేశారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలలో ఇస్తున్న పౌష్టిక ఆహారాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పిల్లలకు పౌష్టికాహారలోపం బారిన పడకుండా పౌష్టికాహారం అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో బాలింతలు గర్భిణీ స్త్రీలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

## 87వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలన..







**గాజువాక పెన్ పవర్, ఆగస్టు 02** మహావిశాఖ నగరపాలక సంస్థ 87వ వార్డ్ పరిధి జరుగుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర కార్యదర్శి, వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాథం పరిశీలించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్ష్మీపురం గ్రామ ప్రజలు సామాజిక భవనం చుట్టూ ప్రహరీ అవసరమని తన వద్దకు నివేదిక సమర్పించగా గత నెలలో సంబంధిత పనులుకోసం శంకుస్థాపన జరిగాయని ఇప్పుడు ఆ పనులు ప్రారంభమయ్యాయని నాణ్యత పట్ల రాజీ పడకుండా పనులు పూర్తయ్య విధంగా చూడాలని సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ బెల్లంకొండ రాజన్ రాజు, సెక్రెటరీ పట్టా ప్రకాష్, తుట్టా పైడిరాజు, సచివాలయం సిబ్బంది మహాలక్ష్మి, వర్క్ ఇన్స్పెక్టర్ నాయుడు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కెందుగూడ పాఠశాల భవనాన్ని నిర్మించిన పీపుల్స్ చారిటబుల్ ట్రస్ట్

**కెందుగూడ నూతన పాఠశాల భవనాన్ని ప్రారంభించిన మండల విద్యాశాఖ అధికారి కృష్ణమూర్తి.**





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 02.** అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల కుమడ పంచాయతీ, కెందుగూడలో

పీపుల్స్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్మించిన నూతన పాఠశాల భవనమును మండల విద్యాశాఖ అధికారి కోడా కృష్ణ మూర్తి శనివారం ప్రారంభించారు. పాఠశాల భవన ప్రారంభానికి పీపుల్స్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి అప్పారావు పాల్గొని మాట్లాడుతూ.. పీపుల్స్ చారిటబుల్ ట్రస్ట్ కాకినాడ ద్వారా గత 12 సంవత్సరాలుగా 400 మందికి పైగా సభ్యుల సహకారంతో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు. గత సంవత్సరం ఎంపీపీఎస్ కెందుగూడ పాఠశాలలో భవనం లేక విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారని వివిధ పత్రికలో వచ్చిన వార్త కథనాలను చూసి ట్రస్ట్ తరుపున ఏదోకటి చెయ్యాలని నిర్ణయించమన్నారు. తరువాత ట్రస్ట్ సభ్యులు కేందుగూడ పాఠశాలను తనిఖీ చేసి 50 వేల రూపాయలతో ఏదోకటి చెయ్యాలని అనుకున్నామని, కాకపోతే అనుకున్న నిధులు ఏమాత్రం సరిపోవు అని తెలియడంతో నిధులు సేకరించడం మొదలు పెట్టామన్నారు. మా క్యాంపెయిన్ చూసి కాకినాడ వాస్తవ్యులు చాగంటి వెంకట వారి తల్లి పేరు మీద 1,50,000 రూపాయలు, కడప కు చెందిన కేతవరపు రవికిషోర్ 25వేలు రూపాయలు, హైదరాబాద్ చెందిన కీ. శే. మద్దిరాల అగస్టిన్ పేరు మీద 10వేలు రూపాయలు వారి కుటుంబ సభ్యులు అందించరని తెలిపారు. తదుపరి పీపుల్స్ చారిటబుల్ ట్రస్ట్ టీం సభ్యులు తరుపున 50వేల రూపాయలతో మొత్తంగా కలిపి 2,35,000 రూపాయలు నిధుల సహకారంతో కెందుగూడ పాఠశాల నూతన భవనాన్ని నిర్మించడం జరిగింది అన్నారు. తదనంతరం మండల విద్యాశాఖ అధికారి కృష్ణమూర్తి మాట్లాడుతూ.. పాఠశాల నూతన భవనం నిర్మాణానికి నిధులు కేటాయించి నూతన పాఠశాల భవన నిర్మాణానికి పూర్తి సహకరించిన పీపుల్స్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులకు, దాతలు చాగంటి వెంకట రాజు కి, కేతవరపు రవికిషోర్ కి, మద్దిరాల స్వాతి కి, పాఠశాల ఉపాధ్యాయురాలు గ్లోరి కి, పాఠశాల విద్యా వాలంటీర్ నవీన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు ప్రయోజకులు అవ్వాలని, విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరాలని ఆకాంక్షించారు. పాఠశాల భవన నిర్మాణంనకు సహకరించిన గ్రామస్తులులకు కృతజ్ఞతలు ఆయన తెలియజేశారు. అంతకు ముందు జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతిని పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ చేసి ఎంఈఓ కృష్ణ మూర్తి పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు అనిత, సింహాద్రి, సీఆర్పీలు సురేష్, సూర్య, అనిల్, గౌరీ, హరి, భాస్కర్, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన పింఛన్లు పంపిణీ చేసిన సూపర్ సర్పంచ్.



**అరకులోయ పెన్ పవర్ 2** :కొత్తగా మంజూరైన నాలుగు పింఛన్లను లోతేరు గ్రామపంచాయతీ సూపర్ సర్పంచ్ శ్రీరాములు సచివాలయ సిబ్బంది వార్డు సభ్యులతో కలిసి శనివారం పంచాయతీ సచివాలయంలో పింఛన్లు పంపిణీ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. కొత్త విడో పింఛన్లు నూతనంగా మంజూరైన నాలుగు పెన్షన్లను సూపర్ సర్పంచ్ శ్రీరాములు ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశామని సచివాలయం సిబ్బంది ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.. ఈ కార్యక్రమానికి సచివాలయ సిబ్బంది వార్డ్ నెంబర్లు,నాగేష ,అప్పలరాజు,గ్రామ పెద్దలు గుబాయ్ వెంకట్రావ్,పాంగి ఆనందరావు,స్వాభి మంగళయ్య ,పాంగి కోగేశ్వరరావు,జనం గోపాల్ దితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకం రైతులకు ప్రయోజనం చేకూరుస్తుంది





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 2:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో శనివారం అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల ఇన్చార్జి వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొర్ర బలరాం పాల్గొని రైతులకు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల విశేషాలు, ప్రయోజనాలను సవివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి సర్పంచ్ సుభద్ర, ఎంపీటీసీ రిమెల రాజేశ్వరి, జీకే వీధి పంచాయతీ అధ్యక్షుడు కాకురి వెంకటరమణ, భూత్ ఇన్చార్జి మటం రాజబాబు, భూత్ కన్వీనర్ కొర్ర రాంబాబు, టీడీపీ మాజీ మండల అధ్యక్షులు ముక్కల మహేష్, జనసేన పార్టీ ముఖ్య నాయకులు బత్తుల సిద్ధార్థ్, మార్కు గడుతూరి పరమేశు, జీకే వీధి మండల పిసా కోశాధికారి లకే రామచంద్రుడు పాల్గొన్నారు. అలాగే వ్యవసాయ అసిస్టెంట్ సాగిన కృష్ణపడాలు, జీకే వీధి వన్ వన్ అగ్రికల్చర్ అసిస్టెంట్ గుండ్ల మేఘమాల, పలువురు రైతులు, గ్రామస్థులు పాల్గొని ఈ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పంచకర్ల సందీప్ ను అభినందించిన మంత్రి డోలా, ఎమ్మెల్యే గంటా



**భిమిలి, పెన్ పవర్ ఆగస్టు 2** : పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యునిగా నియమి తులైన జనసేన భీమిలి ఇంచార్జ్ పంచకర్ల నాగ సందీప్ ను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందించారు. ఎం.వి. పి. కాలనీలోని గంటా శ్రీనివాసరావు నివాసంలో శనివారం సందీప్ వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సందీప్ కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ హయంలో ప్రజల పక్షాన నిలబడి సందీప్ అనేక పోరాటాలు చేశారని గంటా గుర్తు చేశారు. సందీ ప్ కు పదవి ఇవ్వడం ద్వారా కష్టపడి పనిచేసే నాయకులకు తగిన గుర్తింపు ఇచ్చినట్టయ్యిం దని పేర్కొన్నారు. భీమిలి మార్కెటింగ్ కమిటీ అధ్యక్షుడు కురుమిన రామస్వామి నాయుడు, 8 వ వార్డు జనసేన అధ్యక్షుడు శాఖారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యాన్ని ఎలా కాపాడాలి

- మానసిక మరియు విద్యా అభివృద్ధికి ఎలా దోహదపడాలి
- కొటక్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన సెల్ఫ్ లీడర్షిప్ వర్క్‌షాప్,
- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల బాల
- వీరాంజనేయ స్వామి



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, ఆగస్టు 2.** :జోన్-1లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకు లాల 33 మంది ప్రిన్సిపాళ్లు మరియు ముగ్గురు డిసిఒల కోసం కొటక్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెల్ఫ్ లీడర్షిప్ వర్క్‌షాప్ నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. మంత్రి , ప్రిన్సిపా ళ్లు తమ నాయకత్వ నైపుణ్యాలను ఎలా అభివృద్ధి చేసుకోవాలి, విద్యార్థుల ఆరోగ్యాన్ని ఎలా కాపాడాలి, వారి మానసిక మరియు విద్యా అభివృద్ధికి ఎలా దోహదపడాలి అనే విషయాలను వివరంగా తెలియజేశారు. విద్యా సంస్థల్లో సానుకూలమైన మార్పులు తీసుకురా వడానికి ప్రిన్సిపాళ్లు దార్శనికతతో మరియు బాధ్యతతో ముందుండాలని ఆయన సూచిం చారు. ఈ విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడి యట్ రెండవ సంవత్సరం విద్యార్థులతో పాటు 80 మందికి లాంగ్ టర్మ్ నీట్ కోచింగ్ అందజేసి వారిని డాక్టర్లు చేసే దిశగా ప్రోత్సహిస్తామని మంత్రి గారు ప్రకటించారు. విద్యార్థులకు అన్ని విధాలుగా విద్యా మరియు భావోద్వేగ మద్దతు ఇవ్వాలన్నది ఆయన ప్రధాన సందేశం. ఈ వర్క్‌షాప్‌లో ప్రిన్సిపాల్స్ యొక్క"స్వీయ నాయ కత్వాన్ని అభివృద్ధి చేసుకోవడం ద్వారా సంస్థ లో ఇతరుల నాయకత్వాన్ని ఎలా పెంపొందిం చవచ్చు" అన్న అంశంపై శిక్షణను అందించిన కొటక్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సభ్యులు మిస్టర్ థామస్ మరియు మిస్టర్ ఫరీజ్ ను మంత్రి గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వర్క్‌షాప్ ప్రిన్సిపాళ్లలో స్వీయ నాయకత్వం అభివృద్ధికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని మంత్రి గారు పేర్కొన్నారు. ఈ శిక్షణలో పాల్గొన్న ప్రిన్సిపాళ్లు కు, ఇది వ్యక్తిగతంగా మరియు సంస్థ పరంగా అభివృద్ధి కి దోహదం చేస్తుందంటూ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు,
ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖపట్నం డిసిఓ ఎన్ రామకృష్ణ, విజయనగరం డి సి ఓ ఎస్ రూపవతి మరియు శ్రీకాకుళం డి సి ఓ జి గ్రేస్ లు పాల్గొన్నారు

## ప్రపంచ ఆదివాసి దినోత్సవాలు జయప్రదం చేదాం..!

- ప్రపంచ ఆదివాసి దినోత్సవం ప్రతి గిరిజన గ్రామంలో జరగాలి.
- ఆగస్టు 1 నుండి 9 వరకు జరిగే వారోత్సవాలను విజయవంతం చేయాలి!.
- సంఘ రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర పిలుపు



**పెన్ పవర్ హుకుంపేట ఆగస్టు 2.** ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆగస్ట్9 పురస్కరించుకొని ఆదివాసి గిరిజన సంఘం పిలుపు మేరకు ఆగస్ట్ ఒకటి నుండి 9 వరకు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. అని ఈ వారోత్సవాల్లో బాగంగా మండలకేంద్రంలోని గిరిజన సంఘం సంఘ కార్యాలయం లో రెండవ రోజు కార్యక్రమం మండల కార్యదర్శి టి క్రిష్ణరావు అధ్యక్షతన జెండావిస్కరన చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ,ఈ ఆగస్ట్ 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం, ఆదివాసీ హక్కులు చట్టాలు రక్షణదినం కావాలని ఆయన అన్నారు అలాగే.1/70 భూబదలాయింపు నిషేధ చట్టం, పిసా చట్టాలను పటిష్టంగా అమలుకు ఆదివాసులు ఉద్యమాలకు కలసి రావాలని పిలుపునిచ్చారు.

జివో నంబర్ 3 స్థానంలో ఏజెన్సీలో వందశాతం ఉద్యోగ ఉపాద్యాయ నియామక చట్టం చెయ్యాలని,ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చెయ్యాలనీ వారు డిమాండ్ చేశారు

మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ పోస్టులు మినహాయింపు చెయ్యాలని అన్నారు వారం రోజుల పాటు గ్రామ గ్రామాన జరిగే వారోత్సవాలు. విజయవంతం చెయ్యాలని వారు పిలుపునిచారు

ఆగస్టు 9 తేదీన ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఏజెన్సీ ప్రాంతాల్లో వంద శాతం ఉద్యోగ ఉపాద్యాయ నియామక చట్టం చెయ్యాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి టీ. కృష్ణారావు,జిల్లా మహిళా సంఘం కార్యదర్శి ఎస్, హైమావతి, సీఐటీయూ మండల కన్వీనర్ ఎస్,కొండలరావు , సంఘ నాయకులు కె ఆనందకుమార్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## 1.18 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు





**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, ఆగష్టు 02.** :జీవీఎంసీ 50వ వార్డు పరిధిలో 1.18 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో నార్త్ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు,జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాము,బీజేపీ నాయకులు శ్యామల దీపిక,సునీల్ అగర్వాల్ పాల్గొన్నారు.వారికీ 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, వార్డు టీడీపీ అధ్యక్షులు సనపల వరప్రసాద్, మార్కెటింగ్ డైరెక్టర్ తమ్మినేని పద్మజ స్వాగతం పలికారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే చేతులు మీదుగా కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.50వ వార్డులో రానున్న రోజులలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.వార్డులో పార్క్ లు,కొండ ప్రాంతంలో సమస్యలను తన ద్రుష్టికి తీసుకువచ్చారని త్వరలో అన్ని సమస్యలు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.ఈ సందర్బంగా వరప్రసాద్ ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లి వాటిని పరిష్కారం చూపాలని,వార్డులో రైతు బజార్ ఏర్పాటు చేయాలనీ కోరారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షులు వెంకట్రావు, బీజేపీ నాయకులు కె వి రమణ,నంబాళ్ల ఈశ్వరరావు, సనపల నరసింహ స్వామి, సనపల రామకృష్ణ కూటమి నాయకులు ఉన్నారు.

## నూతన వృద్ధాప్య మరియు వితంతు పెన్షన్లు పంపిణీ.



**పెన్ పవర్ హుకుంపేట ఆగస్టు 2** హుకుంపేట పంచాయతీ హుకుంపేట గ్రామం లో నూతన వితంతు పెన్షన్ లు ను సర్పంచ్ సమిడ. వెంకట పూర్ణిమ చేతులు మీదుగా పంపిణి చేసారు ఈ కార్యక్రమం లో హుకుంపేట మండల్ అధ్యక్షులు అనిల్, వార్డ్ మెంబెర్ నూకరాజు, వెల్ఫేర్ అసిస్టెంట్ భారతి, నాయకులు జగదీష్ పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు..

# అన్నదాత" సుఖీభవ - పీఎం కిసాన్" పథకానికి నేడు శ్రీకారం





**స్వర్ణాంధ్ర సాధన దిశగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి**

**భీమిలి,పెన్ పవర్.ఆగస్టు 02 :** స్వర్ణాంధ్ర సాధన దిశగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలవు తున్నాయని, అందులో భాగంగా "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్" పథకానికి నేడు శ్రీకారం చుట్టడం జరిగిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ఛార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. భీమిలి నియోజకవర్గం పద్మనాభ మండలం, పాండ్రంగి గ్రామంలో "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్" కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఇన్ఛార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమాన్ని, అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. అన్నదాత సుఖీభవ బి పీఎం కిసాన్ పథకంలో రైతులకు సంవత్సరానికి 20 వేల చొప్పున రాబోయే 5 సంవత్సరాల లో లక్ష రూపాయలు అందజేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రైతు లేకపోతే తిండి లేదు, రైతు దేశానికి వెన్నెముక అన్నారు. దేశంలో రైతులకు, పెన్షనర్లకు ఇంత పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందించేది ఆంధ్ర ప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం మాత్రమేనని తెలిపారు. రైతులను ఆదుకోవడానికి మంత్రులతో ధరల స్థిరీకరణ కమిటీ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. జిల్లాలో 18,500 పట్టాదారు పాస్ పుస్తకాలను ఆగస్టు 15 నాటికి పంపిణీకి చర్యలు తీసుకుం టామని చెప్పారు. ఆగస్టు 15 నుండి మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం ప్రభుత్వం కల్పి స్తుందని, విశాఖలో పరిశ్రమల ద్వారా 8.50 లక్షల ఉద్యోగాల కల్పన కు పరిశ్రమల ఏర్పా టుకు ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగినట్లు మంత్రి ప్రకటించారు.ఈ సందర్భంగా ఒక కోటి 10 లక్షల వ్యయంతో పాండ్రంగి నుండి ఎన్ హెచ్ 5 వరకు బి.టి రోడ్ పునర్నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేసారు. అదేవిధంగా రూ.10 లక్షల వ్యయంతో గ్రామంలో నిర్మిం చనున్న డ్రైనేజ్ పనులకు శంకు స్థాపన చేసారు.భీమిలి నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకంలో 10 కోట్ల,28 లక్షల 49 వేలు మెగా చెక్కును ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి రైతులకు మంత్రి అందజేశారు. రూ.10 లక్షల విలువ చేసే డ్రోన్లను 80 శాతం సబ్సిడీతో రెడ్డిపల్లి గ్రామానికి చెందిన 5 గురు రైతులకు మంత్రి పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా ధాన్యంతో ముఖ్యమంత్రి చిత్రపటానికి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, ఎం.ఎల్. సి వేపాడ చిరంజీవి రావు లతో కలసి మంత్రి అభిషేకం చేశారు.భీమిలి శాసనసభ్యుల గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, భీమిలి నియోజక వర్గం లో 7 గ్రామాలలో సర్వే జరగలేదని అందువల్ల ఆ గ్రామాలలో నివసించే రైతులకు రైతు భరోసా సమస్యలు ఏర్పడ్డాయని వాటికి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని మంత్రిని కోరారు,జిల్లా జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్రవ్యాప్తంగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునా యుడు ప్రకాశం జిల్లా నుండి "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్" పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతి రైతు కుటుంబానికి మూడు విడతలలో రూ. 20,000/- నేరుగా వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతగా 7వేల రూపా యలు, రెండవ విడతగా 7వేల రూపాయలు, మూడవ విడతగా 6 వేల రూపాయలను రైతులకు అకౌంట్లో జమ చేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలో గ్రామసభలను నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులు, విత్తనాలు మరియు గైడెన్స్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో భీమిలి ఆర్డిఓ సంగీత్ మహ దుర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అప్పల స్వామి, మండల వ్యవసాయ అధికారులు, స్థానిక తహశీల్దార్, ప్రజా ప్రతినిధులు, అధికారు లు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారి నిత్య అన్నదానానికి విరాళమిచ్చిన కావూరి నితీష్ చంద్ర

**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 2 :** శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలోశ్రీ స్వామివారి నిత్య అన్నప్రసాద సేవలో భాగంగా, విశాఖపట్నం పాండురంగాపురం నివాసితులు కావూరి నితీష్ చంద్ర రూ.లక్ష 116 విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని దేవస్థానం ప్రోటోకాల్ కార్యాలయంలో పర్యవేక్షణ అధికారి కె. వెంకటేశ్వరరావుకు చెక్కు అందజేశారు.

తదనంతరం, కావూరి నితీష్ చంద్రకి స్వామివారి దర్శనానంతరం, స్వామివారి శేషవస్త్రములతో సత్కరించబడి, స్వామివారి ప్రసాదాలను అందుకున్నారు. ఈ ఉదార సేవకు దేవస్థాన అధికారులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, శ్రీ స్వామివారి కృప వారి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నారని తెలియజేశారు.





## బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం



- వైసిపి పంచాయితీ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం.
- వైసీపీ మండల అధ్యక్షులు పాంగి పద్మారావు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 02.** మండలంలో గల వనభసింగి, పెదగూడ, కిలగడ, కించాయిపుట్టు పంచాయితీల పరిధిలో పలు గ్రామాలలో బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమం తో పాటు వైసిపి పంచాయితీ కమిటీ ఎన్నికలు నిర్వహించామని వైసీపీ మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు అరుకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం ఆదేశాలతో బాబు ష్యూరిటి మోసం గ్యారెంటీ కార్యక్రమం తో పాటు వైఎస్ఆర్సిపి పంచాయతీ కమిటీ ఎన్నికలు నిర్వహించామని తెలిపారు. ఆయా పంచాయితీలలో పంచాయితీ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా కమిటీ సభ్యులను ఎన్నుకున్నమని, అలాగే గడప గడప కు వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరించామన్నారు. ఎటువంటి గొడవలకు తావు లేకుండా సమన్వయం చేసుకుంటూ పంచాయతీ కమిటీ ఏర్పాటు చేశామని, పార్టీ బలోపేతానికి పంచాయతీ కమిటీ పనిచేయాలని కమిటీ సభ్యులకు పలు సూచనలు సలహాలు అందించామన్నారు. కూటమి ప్రభుత్వం బూటకపు హామీలు ఇచ్చి ఈరోజు వరకు హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తుండడం సిగ్గుచేటు అని, సుపరిపాలన బంగారు భవిష్యత్తు అంటూ ప్రజలకు చంద్రబాబు నాయుడు మోసం చేస్తున్నారని, అవన్నీ నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని ప్రభుత్వం తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా జెసిఎస్ ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు, జోలపుట్ సర్పంచ్ దొర నీలకంఠం ఎంపిటిసి కె నబ్బో, వైసిపి సీనియర్ నేతలు జె వి వి ఎన్ మూర్తి, జయదేవ్, సన్యాసిరావు, తిరుపతి రావు, జి అర్జున్, తిరుపతి, సాధురామ్, రాంప్రసాద్,

రమేష్, పులిరాజు, గంగరాజు, రామరాజు , వార్డు సభ్యులు, ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన పంచాయితీ కమిటీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, తదితరులు పాల్గొన్నారు.

## టీవీ ముక్తా భారత్ అభియాన్ అవగాహన కార్యక్రమం .







**పెన్ పవర్ ఆగస్టు 2**

హుకుంపేట ఆరోగ్య కేంద్రం లోగల హుకుంపేట సంతలో టీవీ ముక్తా భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ సౌజన్య డాక్టర్ లక్ష్మీ చిట్టపులి మాట్లాడుతూ సంతలో వచ్చిన ప్రజలకు క్షయ వ్యాధి గురించి అవగాహన కార్యక్రమము నిర్వహిస్తూ సంత మెయిన్ రోడ్డు కూడలి నుండి హుకుంపేట బస్టాండ్ వరకు ర్యాలీని నిర్వహించారు. అలాగే మానవహారం నిర్వహించి 60 సంవత్సరాల పైబడిన వారు షుగర్, వ్యాధిగ్రస్తులు , ధూమపానం మరియు మద్యపానం, సేవించేవారు మరియు గత ఐదు సంవత్సరాలు క్షయ వ్యాధిగ్రస్తులు, మరియు రెండు వారాలకు. మించిన దగ్గు ఉన్నవారు శరీర బరువు తగ్గినవారు కపం పరీక్షలు చేయించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు క్షయ వ్యాధిగ్రస్తులు మందుల వాడిన కుటుంబ సభ్యులు కూడా లక్షణాలు లేకపోయినా ఎక్స్ పరీక్ష ద్వారా టీవీ నిర్ధరించవచ్చు అని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో గండేరు సత్యం , టీబి సూపర్వైజర్స్ సదానందం, నగేష్ దొర డి పి సి రామరాజు ధనరాజ్ పీహెచ్ఎన్ జానకమ్మ, హెచ్ వి పద్మజ సదానందం, రామరాజు, ఎం ఎల్ హెచ్ పి స్వప్న, శైలజ, రమ్య అలాగే ఆశ కార్యకర్తలు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం

**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు :** ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.





# ట్రంప్ పై భారత్ ప్రతీకారం: ఎఫ్-35 డీల్‌కు బ్రేక్!




**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న దూకుడైన విధానాలకు భారత్ గట్టి సమాధానం ఇవ్వడానికి సిద్ధమవుతోంది. అమెరికా ఉత్పత్తులపై భారీగా సుంకాలు విధించడం, రష్యాతో వాణిజ్యంపై హెచ్చరికలు వంటి ట్రంప్ చర్యలు భారత్‌ను అసంతృప్తికి గురిచేశాయి. ఈ నేపథ్యంలో అమెరికా నుంచి రక్షణ పరికరాల కొనుగోలుపై భారత్ పునరాలోచిస్తోంది.

**ఎఫ్-35 విమానాల డీల్‌కు బ్రేక్**

అమెరికా నుంచి ఎఫ్-35 యుద్ధ విమానాలను కొనుగోలు చేయాలని భారత్ ఒకప్పుడు భావించింది. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఈ డీల్‌ను నిలిపివేయాలని భారత్ నిర్ణయించుకున్నట్లు సమాచారం. ట్రంప్ ప్రభుత్వం ఈ డీల్ కోసం గట్టిగా ప్రయత్నించినా, భారత్ మాత్రం వ్యూహాత్మకంగా వెనక్కి తగ్గింది. సమీప భవిష్యత్తులో ఈ విమానాల కొనుగోలుకు అవకాశం లేదని బ్లూమ్‌బర్గ్ నివేదిక వెల్లడించింది.

**పాక్‌కు గౌరవం.. భారత్‌కు సుంకాలు**

ఇటీవల పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌ను వైట్‌హౌస్‌కు ఆహ్వానించి విందు ఇవ్వడం భారత ప్రభుత్వానికి ఆగ్రహం తెప్పించింది. పాకిస్తాన్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని భారత్ భావిస్తోంది. అదే సమయంలో భారత్ ఉత్పత్తులపై ట్రంప్ ప్రభుత్వం 25 శాతం సుంకాలు విధించింది. ఈ పరిణామాలు రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత ఉద్రిక్తం చేశాయి.

**భారత్ వ్యూహాత్మక ఆలోచన**

అమెరికాతో వాణిజ్య చర్చలు కొనసాగుతున్నప్పటికీ, ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలు భారత్‌ను ఇబ్బందుల్లోకి నెడుతున్నాయి. అయితే, అమెరికాతో సంబంధాలను పూర్తిగా తెంచుకోకుండా, వాణిజ్య సంబంధాలను కొనసాగించాలని భారత్ నిర్ణయించుకుంది. కానీ రక్షణ రంగంలో మాత్రం కాస్త వెనకడుగు వేసింది. అమెరికా ఉత్పత్తులపై సుంకాలు పెంచకుండా శాంతియుతంగా వ్యవహరిస్తూనే, కీలకమైన రక్షణ కొనుగోళ్లపై వ్యూహాత్మకంగా నిర్ణయాలు తీసుకుంటోంది.

**అధికారిక చర్చలు జరగలేదు**

విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ మాట్లాడుతూ ఎఫ్-35 యుద్ధ విమానాల విషయమై అమెరికాతో అధికారికంగా ఎలాంటి చర్చలు జరగలేదని స్పష్టం చేశారు. అదే సమయంలో, భారత్ ప్రస్తుతం అమెరికా నుంచి సహజ వాయువు, కమ్యూనికేషన్ పరికరాలు, బంగారం వంటి వాటిని ఎక్కువగా దిగుమతి చేసుకోవడానికి ప్రయత్నిస్తోంది.

**భారత్ వైఖరి స్పష్టం**

ట్రంప్ చర్యలతో అమెరికా-భారత్ సంబంధాల్లో ఒడిదొడుకులు రావొచ్చని నిపుణులు భావిస్తున్నారు. అయితే, భారత్ సంయమనంతో

దూకుడు తగ్గించి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఎఫ్-35 యుద్ధ విమానాల కొనుగోలును నిలిపివేయడం ఈ వ్యూహంలో భాగమే. ఇది కేవలం వ్యాపారం కాదు, దేశ గౌరవానికి సంబంధించిన విషయం. భారత్ తలవంచదు అనే బలమైన సందేశాన్ని ట్రంప్‌కు పంపింది.

# 18మంది మృతి చెందిన తొక్కిసలాటకు కారణం ఇదే.. మంత్రి క్లారిటీ!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ ఏడాది ఫిబ్రవరిలో న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ లో జరిగిన తొక్కిసలాట తీవ్ర తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన సంగతి తెలిసిందే. ఈ తొక్కిసలాటలో నలుగురు పిల్లలు, 11 మంది మహిళలు సహా 18 మంది మరణించారని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ పార్లమెంటుకు తెలిపారు. ప్రయాణీకుడి తలపై ఉన్న పెద్ద లగేజీ కిందపడటం వల్లే తొక్కిసలాట జరిగిందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.అవును... ఈ ఏడాది ఫిబ్రవరి 15వ తేదీన న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ లో జరిగిన తొక్కిసలాటపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక వివరాలను వెల్లడించారు. ఇందులో భాగంగా.. ఒక ప్రయాణికుడి భారీ లగేజీ కిందపడటమే ఈ విషాదానికి కారణమని తెలిపారు. ఈ ఘటనలో 18 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోగా.. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు.సమాజ్ వాదీ పార్టీ ఎంపీ రాంజీ లాల్ సుమన్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ దీనికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా... మహాకుంభ్ ఉత్సవాల కోసం రైళ్లలో ప్రయాణించడానికి భారీ సంఖ్యలో ప్రయాణికులు ఢిల్లీ రైల్వే స్టేషన్ కు చేరుకున్నారని.. దీంతో ప్లాట్ ఫారమ్ 14, 15కి వెళ్లే ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ పై రద్దీ నెలకొందని తెలిపారు.ఆ సమయంలో.. చాలా మంది ప్రయాణికులు తమతో పాటు పెద్ద మొత్తంలో లగేజీని, ముఖ్యంగా తలపై పెట్టుకునే భారీ సంచులను మోసుకెళు న్నారని.. దీనివల్ల వంతెనపై ప్రయాణికుల కదలికలకు ఆటంకం ఏర్పడిందని.. అదే సమయంలో ఒక ప్రయాణికుడి తలపై ఉన్న భారీ లగేజీ అదుపుతప్పి కిందపడటంతో.. ఆయన దాన్ని తీసేందుకు కిందకు వంగారని తెలిపారు.ఆ ప్రయత్నమే పక్కనే ఉన్న ప్రయాణికులు ఒకరిపై ఒకరు పడటానికి దారితీసిందని.. ఇలా అనేక మంది కింద పడి తొక్కిసలాట జరిగిందని తెలిపారు. ఈ దుర్ఘటనకు ప్రధాన కారణంగా పడిపోతున్న బరువును ఉన్నత స్థాయి దర్యాప్తు కమిటీ గుర్తించిందని అన్నారు. ఈ ప్రమాదానికి గురైన వారిలో అత్యధికులు కుంభమేళా ఉత్సవాలకు వెళ్తున్న భక్తులే అని మంత్రి వెల్లడించారు.ఆ రోజు సాయంత్రం గంటకు 1,500 చొప్పున 7,600 అన్ రిజర్వ్ టిక్కెట్లు అమ్ముడయ్యాయయని.. సాయంత్రం 6 గంటల నుండి రద్దీ పెరిగిందని.. రాత్రి 8.48 గంటలకు ఈ దుర్ఘటన జరిగిందని తెలిపారు. ఇదే సమయంలో... ప్రయాణికుల భద్రతను మెరుగు పరచడానికి, రైల్వే అధికారులు క్రౌడ్ మేనేజ్‌మెంట్ ప్రోటోకాల్స్ ను కూడా కఠినతరం చేశారని అన్నారు.ఈ ఘటన జరిగిన వెంటనే రైల్వే శాఖ అప్రమత్తమైందని స్పష్టం చేశారు. ఐదుగురు సీనియర్ అధికారులను బదిలీ చేశారని వివరించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండటానికి రైల్వే శాఖ అనేక చర్యలు చేపట్టిందని అన్నారు. కాగా... 2017లో ముంబైలోని ఎల్ఫిన్ స్టోన్ రోడ్ తొక్కిసలాటలో 23 మంది మృతి చెందిన తర్వాత జరిగిన అత్యంత దారుణమైన రైల్వే స్టేషన్ సంఘటన ఇది!

# ఈడీ రాడార్‌లో బీఆర్ఎస్ సీనియర్ నేత తలసాని శ్రీనివాస్ యాదవ్



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ ఎన్నికల్లో అధికారాన్ని కోల్పోయిన తర్వాత బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నేతలపై చట్టబద్ధ విచారణలు ఊపందుకున్నాయి. ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టు, మద్యం స్కామ్, ఫార్ములా ఈ స్కామ్ వంటి కేసులతో పార్టీ ఇబ్బందులు పడుతుండగా, ఇప్పుడు గొర్రెల పథకం కేసుతో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వార్తల్లోకి వచ్చారు.

జూలై 30, 2025న, మనీ లాండరింగ్ నిరోధక చట్టం ( ప్రకారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు హైదరాబాద్‌లోని ఎనిమిది ప్రదేశాల్లో దాడులు నిర్వహించారు. ఈ దాడులు గొర్రెల పెంపకం అభివృద్ధి పథకం ( లో జరిగిన ఆర్థిక అక్రమాలపై అనుమానంతో జరిగాయి. తలసాని మాజీ ఓఎస్‌డీ (ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ) జీ. కల్యాణ్ కుమార్ ప్రాంగణంతో పాటు మధ్యవర్తులు, లబ్దిదారుల ఇళ్లలో ఈ దాడులు జరిగాయి.

లక్షలాది గొర్రెల కొనుగోలు, పంపిణీలో సుమారు రూ.1000 కోట్లకు పైగా అవినీతి జరిగిందన్న ఆరోపణలు ఈ కేసులో ప్రధానంగా ఉన్నాయి. దర్యాప్తు సందర్భంగా అధికారులు పలు కీలక డాక్యుమెంట్లు, డిజిటల్ ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆధారాలు కేసులో కీలక మలుపు తిప్పే అవకాశం ఉందని ఈడీ వర్గాలు వెల్లడించాయి.

ఈ కేసు దర్యాప్తులో తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను స్వయంగా విచారణకు పిలిచే అవకాశం ఉందని తాజా సమాచారం. గొర్రెల పథకంలో తలసానికి నేరుగా సంబంధం ఉండొచ్చనే కోణంలో దర్యాప్తు జరుగుతోంది. గతంలో జాతీయ పశుసంవర్ధక పథకాల అమలులో అవకతవకలు, మధ్యవర్తుల ద్వారా నిధుల మళ్లింపు వంటి ఆరోపణలపై ప్రస్తుతం ఈడీ ప్రధానంగా దృష్టి సారించింది.ఈ గొర్రెల స్కామ్ కేసు బీఆర్ఎస్ పార్టీకి మరింత సంక్షోభాన్ని తెచ్చిపెట్టే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అధికారంలో ఉన్న సమయంలోనే వచ్చిన ఈ ఆరోపణలు ఇప్పుడు తీవ్ర పరిణామాలకు దారితీయవచ్చు. ఈడీ విచారణ ఊపందుకున్న నేపథ్యంలో తలసాని రాజకీయ భవిష్యత్తుపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గొర్రెల పథకం కేసు ఎలాంటి మలుపులు తిరుగుతుందో వేచి చూడాలి.

# 'అత్యాచారం జరగకుండా ఉండాలంటే ఇంట్లోనే'... వివాదాస్పద పోస్టర్ల కలకలం!




**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు వారు వేసుకున్న దుస్తులు, నైట్ పార్టీలు, వారి ప్రవర్తనే కారణం అంటూ కొంతమంది తరచూ అసంబద్ధమైన వ్యాఖ్యలు చేస్తుంటున్న సంగతి తెలిసిందే! మారాల్సింది వారి దుస్తులు కాదు, మృగాడి బుద్ధి అని తెలుసుకోలేకపోతుంటారు. ఈ క్రమంలో గుజరాత్ లో అలాంటి ఓ సూచన పోస్టర్ల రూపంలో రోడ్డు పై వెలిసింది. ఇది తీవ్ర కలకలం రేపింది.అవును... గుజరాత్ కు చెందిన ఓ ఎంజీవో.. 'మహిళల భద్రత' అంశంపై పోస్టర్లను రూపొందించి.. వాటిని నగరంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేసింది. అందులో 'అత్యాచారం జరగకుండా ఉండాలంటే ఇంట్లోనే ఉండండి'.. 'లేట్ నైట్ పార్టీలకు వెళ్తే గ్యాంగ్ రేప్ లు జరగొచ్చు' అని పోస్టర్లపై పెద్దపెద్ద అక్షరాలతో రాసి ఉంది. దీంతో.. ఈ వ్యవహారం వివాదానికి దారితీసింది.పైగా... అహ్మదాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పాన్సర్ చేసినట్లు ఉండడంతో ఈ వ్యవహారంపై పలువురు ప్రజలు, మహిళా సంఘాలు తీవ్ర విమర్శలు గుప్పించాయి. దీంతో గుజరాత్ లోని పలు ప్రాంతాలలో డివైడర్లపై ఏర్పాటుచేసిన ఈ వివాదాస్పద పోస్టర్లను ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. ఈ సందర్భంగా స్పందించిన పోలీసు అధికారులు వివరణ ఇచ్చారు.ఇందులో భాగంగా... ట్రాఫిక్ వెస్ట్ డీసీపీ నీతా దేశాయ్ మాట్లాడుతూ.. సిటీ ట్రాఫిక్ పోలీసులు రోడ్డు భద్రతకు సంబంధించిన పోస్టర్లను స్పాన్సర్ చేశారని, మహిళల భద్రతకు సంబంధించిన పోస్టర్లను కాదని స్పష్టం చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే దాదాపు అన్ని పోస్టర్లను తొలగించినట్లు పేర్కొన్నారు!ఇదే సమయంలో.. వాహనదారులకు ట్రాఫిక్ పై అవగాహన కల్పించడానికి పోస్టర్లు ఏర్పాటు చేసుకోవడానికి సతర్కత గ్రూప్ కు అనుమతి ఇచ్చామని.. అయితే, అందుకు విరుద్ధంగా ఆ సంస్థ లైంగిక వేధింపులపై పోస్టర్లు పెట్టిందని అడిషనల్ పోలీసు కమిషనర్ (ట్రాఫిక్) ఎన్.ఎన్. చౌదరి స్పష్టం చేశారు. అలాంటి భాషను తాము ఎప్పుడూ ఆమోదించలేదని అన్నారు.ఈ నేపథ్యంలో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వంపై గుజరాత్ ఆప్ నాయకులు విమర్శలు గుప్పించారు. ఇందులో భాగంగా... ఈ పోస్టర్లు రాష్ట్రంలో మహిళల భద్రత స్థితిని బయటపెట్టాయని అన్నారు. ఇదే క్రమంలో... గత మూడు సంవత్సరాలలో గుజరాత్ లో 6,500 కంటే ఎక్కువ అత్యాచార సంఘటనలు, 36 కంటే ఎక్కువ సామూహిక అత్యాచారాలు జరిగాయని విమర్శించారు.

# 665 రోజులుగా టన్నెల్లో బందీగా...



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇజ్రాయెల్ మీద 2023 అక్టోబరు 7న హమాస్ దాడి చేసి 1195 మంది ఇజ్రాయెలీలను హతమార్చి 251 మందిని బందీలుగా పట్టుకుపోయిన సంగతి తెలిసిందే. నాటి నుంచి ఇజ్రాయెల్ - హమాస్ ల మధ్య ఎడతెగని యుద్ధం సాగుతోంది. ఈ యుద్ధంలో ఇజ్రాయెల్ సుమారు 70వేల మంది పాలస్తీనీయుల్ని హతమార్చిందని చెబుతున్నారు. ఈ క్రమంలో ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది.

అవును... 2023 అక్టోబరు 7న హమాస్ దాడి చేసి 251 మందిని బందీలుగా పట్టుకుపోయిన హమాస్... తమ చెరలో ఇజ్రాయేలీయులు ఏ స్థాయిలో నరకయాతన అనుభవిస్తుంది చూపించే విషయాన్ని వెల్లడించారు. ఇందులో భాగంగా... 665 రోజులుగా నిర్బంధంలో ఉన్న బందీ ఎవ్యతార్ డేవిడ్ జీవితానికి సంబంధించిన రుజువులను చూపించే కొత్త వీడియోను విడుదల చేశారు.

శుక్రవారం మధ్యాహ్నం విడుదల చేసిన ఈ వీడియోను ఇటీవలే చిత్రీకరించినట్లు తెలుస్తోంది. ఆ వీడియోలోని డేవిడ్... సరైన తిండి, వెలుతురు లేక ఎముకల గూడులా మారిపోయాడు. ఇదే సమయంలో కాలకృత్యాలకు సైతం బయటకు వెళ్లే పరిస్థితి లేదని చెబుతున్నారు. ఈ క్రమంలో అతడి పరిస్థితి అత్యంత అధ్వాన్నంగా మారి ఉంది.ఇలా.. 665 రోజులుగా నిర్బంధంలో ఉన్న బందీ ఎవ్యతార్ డేవిడ్ జీవిత రుజువును విడుదల చేయడం ద్వారా బందీల ఒప్పందం కోసం ఇజ్రాయెల్ పై ఒత్తిడిని పెంచే పనికి పూనుకుందని అంటున్నారు.కాగా... ఇటీవల ఎవ్యతార్ సోదరుడు ఇలాయ్ డేవిడ్.. అతడి విడుదల కోసం జరుగుతున్న పోరాటం గురించి మాట్లాడారు. ఇందులో భాగంగా... తన సోదరుడు అత్యంత చెత్త ప్రదేశంలో ఉన్నాడని.. ఒక సొరంగంలో, వెలుతురు లేదు, బాత్రూమ్ లేదని తెలిపారు. అతడు తనను తాను ఉపశమనం చేసుకోవడానికి ఉపయోగించే రంధ్రం పక్కనే తింటాడని తెలిపారు.అతడు అక్కడున్న ప్రతిరోజు ఒక పీడకలలా ఉంటుందని తెలిపారు. ఈ సమయంలో ఎవ్యతార్ ను తిరిగి తీసుకురావడానికి తాను ఏదైనా చేస్తానని.. ఇది తన జీవిత లక్ష్యం అని.. మిగిలినవన్నీ తర్వాత స్థానంలో ఉంటాయని తెలిపారు. కాగా... ఈ ఏడాది ఫిబ్రవరిలో.. మునుపటి బందీ ఒప్పందం సమయంలో.. హమాస్ ఎవ్యతార్ డేవిడ్, గై గిల్బోవా దలాల్ జీవితానికి సంబంధించిన వీడియోను విడుదల చేసింది.

# తిరుమల నేడు వెళుతున్నారా...? అయితే వెంటనే దర్శనం




**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుమలలో భక్తుల రద్దీ తగ్గింది. శనివారమయినా భక్తులు అంతగా లేరు. సాధారణంగా శుక్ర, శని, ఆదివారాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. శనివారం భక్తులు మరింత ఎక్కువ మంది తిరుమలకు వచ్చి ఏడుకొండల వాడిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకుంటారు. ఆపద మొక్కుల వాడికి శనివారం అత్యంత ప్రీతిపాత్రమైన రోజు కావడంతో ఎక్కువ మంది భక్తులు తిరుమలకు శనివారం రావడానికే ఇష్టపడుతుంటారు. కానీ ఈరోజు మాత్రం తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగానే ఉందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తెలిపారు.

**మూడు నెలల నుంచి...**

గత మూడు నెలల నుంచి తిరుమలలో భక్తుల రద్దీ అత్యంత ఎక్కువగా ఉంది. మే 15వ తేదీ నుంచి ప్రారంభమయిన తిరుమలలో భక్తుల రద్దీ జులై నెల వరకూ కొనసాగింది. హుండీ ఆదాయం కూడా భారీగానే తిరుమల దేవస్థానానికి సమకూరింది. అయితే ఆగస్టు మాసం నుంచి కొద్దిగా కొద్దిగా భక్తుల రద్దీ తగ్గడం ప్రారంభమయిందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు చెబుతున్నారు. అయితే వీకెండ్ లో మాత్రం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అనుకున్నప్పటికీ ఈరోజు తిరుమలలో భక్తుల రద్దీ స్వల్పంగానే ఉంది.

**ఆరు కంపార్ట్ మెంట్లలోనే...**

ఈరోజు తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని ఆరు కంపార్ట్ మెంట్లలోనే భక్తులు శ్రీవారి దర్శనం కోసం వేచి ఉన్నారు. ఉచిత దర్శనం క్యూ లైన్ లోకి టోకెన్లు లేకుండా ప్రవేశించిన భక్తులకు శ్రీవారి దర్శనం ఎనిమిది గంటల సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు చెబుతున్నారు. నిన్న తిరుమల శ్రీవారిని 70,353 మంది భక్తులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీరిలో 25,,636 మంది భక్తులు తమ తలనీలాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. నిన్న తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం 3.65 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు.

# క్రికెటర్ రింకూ సింగ్ పై వేటు వేసిన ఎన్నికల సంఘం



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమ్ ఇండియా డాషింగ్ బ్యాట్స్ మన్ రింకూ సింగ్ పై కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంది..! అదేంటి...? ఒక జాతీయ క్రికెటర్ పై చర్యలు తీసుకోవాల్సింది భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) కదా..? మరి ఎన్నికల సంఘానికి ఏం సంబంధం అంటారా? దీని వెనుక ఓ పెద్ద కథే ఉంది..

**ఐదుసిక్సుల వీరుడు...**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో వరుసగా ఐదు సిక్సులు కొట్టి మ్యాచ్ గెలిపించి.. అటునుంచి అటే భారత జట్టులోకి వచ్చాడు రింకూ సింగ్. టి20ల్లో లోయరార్డర్ లో ఫినిషర్ పాత్ర పోషిస్తున్నాడు. అటు ఐపీఎల్ లోనూ కోల్ కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)కు మంచి విజయాలు అందిస్తూ కీలక ఆటగాడిగా ఎదిగాడు. నిరుడు జరిగిన మెగా వేలంలో కేకేఆర్ అతడిని రూ.13 కోట్లకు అట్టిపెట్టుకుంది. కేవలం రూ.లక్షల నుంచి మొదలైన అతడి ప్రస్థాన ఇప్పుడు రూ.13 కోట్లకు చేరడం గమనార్హం.

**రూ.3 కోట్ల విల్లాకు ఓనరు...**

ఒకనాడు గ్యాస్ డెలివరీ ఏజెంట్ అయిన తండ్రికి చేదోడు వాదోడుగా ఉన్న రింకూ జీవితంలో స్థిరపడేందుకు చాలా పనులు చేశాడు. అయినప్పటికీ క్రికెట్ ను మాత్రం వదల్లేదు. అదే అతడి జీవితాన్ని మార్చింది. ఇప్పుడు రింకూ రూ.3 కోట్లకు పైగా విలువచేసే విల్లాలో జీవిస్తున్నాడు. అందులో తాను ఐదు సిక్సులు కొట్టిన బ్యాట్ కు ప్రత్యేక ప్రదేశం కల్పించాడు.

**ఎంపీ గారికి కాబోయే భర్త..**

యూపీకి చెందిన రింకూ సింగ్ త్వరలో ఎంపీ ప్రియా సరోజ్ ను వివాహం చేసుకోనున్నాడు. ఇప్పటికే వీరి నిశ్చితార్థం జరిగింది. ప్రియా సరోజ్ తొలిసారి ఎంపీ. అక్కడి ప్రతిపక్షం సమాజ్ వాదీ పార్టీ కి చెందినవారు. కాగా, పేద ఇంటి నుంచి వచ్చిన రింకూను గతంలో కేంద్ర ఎన్నికల సంఘం ఓటరు చైతన్యం కార్యక్రమం స్వీప్ నకు బ్రాండ్ అంబాసిడర్ గా నియమించింది. అయితే, ఎంపీ ప్రియా సరోజ్ తో వివాహం నేపథ్యంలో అతడిని ఈ బ్రాండ్ అంబాసిడర్ పదవి నుంచి తప్పించింది. నిష్పాక్షికత కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.

# వీడియో గేమ్స్ తో తీవ్రవాదుల రిక్రూట్మెంట్... ఎలా చేస్తున్నారంటే..!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇటీవల కాలంలో బయటకు వెళ్లి ఆడుకునే వారి సంఖ్య చాలా తగ్గిపోయిన సంగతి తెలిసిందే. స్కూల్, కాలేజీ నుంచి వచ్చిన తర్వాత ఆన్ లైన్ గేమ్స్, వీడియో గేమ్స్ ఆడేందుకే నేటి తరం ఎక్కువగా ఆసక్తి చూపుతోంది. గంటల తరబడి స్క్రీన్ ముందు అతుక్కుపోతుంది. దీంతో... ఇప్పుడు ఉగ్రవాదుల కన్ను వీటిపై పడిందని.. ఇక్కడి నుంచి యువతను ఆకర్షిస్తున్నారని అంటున్నారు. అవును... పిల్లోడు ఇంట్లోనే ఉన్నాడు.. బయటకు వెళ్లలేదులే అని అతడిని పట్టించుకోకపోతే ఇక అంతే సంగతులు అని అంటున్నారు బ్రిటిష్ పరిశోధకులు. ఎందుకంటే.. వీడియో గేమ్స్ ఆడేటప్పుడు ఇతరులతో చాట్ చేయడానికి ఉండే అవకాశాన్ని టెర్రరిస్టు బృందాలు ఉపయోగించుకుంటున్నాయని.. దీనిపై నిఘా అతితక్కువగా ఉండటంతో దీన్నే అవకాశంగా మార్చుకుంటున్నారని తెలిపారు. ఇక్కడి నుంచే అమాయక పిల్లలను, టీనేజర్లను తమ వైపు లాక్కునేందుకు గేమింగ్ వరల్డ్ ను ఉగ్రవాదులు పావుగా వాడుకుంటున్నారని బ్రిటీష్ పరిశోధకులు చెబుతున్నారు. ఫ్రాంటియర్స్ ఇన్ సైకాలజీ జర్నల్ లో ప్రచురితమైన నివేదిక ప్రకారం.. వివిధ రకాల తీవ్రవాద గ్రూపులు, వ్యక్తులు.. వీడియో గేమ్ లు ఆడుతూ చాట్ చేయడానికి అనుమతించే ప్లాట్ ఫారమ్ లను అడ్డాగా మార్చుకుంటున్నాయి. ఆంగ్లియా రస్కిన్ విశ్వవిద్యాలయంలోని అంతర్జాతీయ పోలీసింగ్, ప్రజా రక్షణ పరిశోధన సంస్థలో సీనియర్ రీసెర్చ్ ఫెలో అయిన డాక్టర్ విలియం ఆల్ చార్న్, తన సహోద్యోగి డాక్టర్ ఎలిసా ఒరోఫినోతో కలిసి ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా... గేమింగ్ ప్లాట్ ఫారమ్ లను ఉగ్రవాదులు తమ కార్యకలాపాలకు 'డిజిటల్ ప్లే గ్రౌండ్స్' గా ఉపయోగించుకుంటున్నారని వెల్లడించారు. ఈ క్రమంలో... నయా నాజీల వంటి టెర్రరిస్టు బృందాలు విద్యార్థుల్లో స్త్రీ ద్వేషాన్నీ, యూదు ద్వేషాన్నీ, జాత్యహంకారాన్నీ, కుట్ర సిద్ధాంతాలనూ వ్యాపింపజేస్తున్నాయని.. వాటిపట్ల ఆకర్షితులయ్యే యువతను తమవైపు తిప్పుకుంటున్నాయని వివరించారు. ఎడిన్ బర్గ్ స్కూల్లో కాల్పులు జరుపుతానని బెదిరించిన 18 ఏళ్ల ఫెలిక్స్ వింటర్ ఉదంతాన్ని ఈ సందర్భంగా ఉదహరించారు. అతడు నాజీ అనుకూల డిస్కార్డ్ గ్రూపుతో 1,000 గంటలకు పైగా చాట్ చేసినట్లు నిర్ధారణ కావడంతో.. కోర్టు ఆ యువకుడికి 6 ఏళ్ల జైలు శిక్ష విధించినట్లు పేర్కొన్నారు. అందువల్ల పిల్లలు ఆడే ఆన్ లైన్ గేమ్స్ పైనా తల్లితండ్రులు ఓ కన్నేసి ఉంచాలని చెబుతున్నారు.

# శంషాబాద్ డబ్బు.. సిట్ కు కీలక ప్రశ్నలు



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నగర శివార్లలోని సులోచన ఫాం హౌసులో స్వాధీనం చేసుకున్న రూ.11 కోట్ల నగదు ఎవరిదో తేల్చడం పోలీసులకు సవాల్ గా మారిందని అంటున్నారు. ఏపీ మద్యం స్కాంపై విచారణ చేస్తున్న సిట్ అధికారులు దర్యాప్తులో నగదు డంపు బయటపడగా, ఆ సొమ్ము అంతా మద్యం స్కాంలో ప్రధాన నిందితుడు కేసిరెడ్డి రాజశేఖరరెడ్డిదేనని ప్రచారం జరిగింది. అయితే ఆ డబ్బుతో తనకు ఎలాంటి సంబంధం లేదని చెబుతూ కోర్టులో పిటిషన్ వేసిన నిందితుడు కేసిరెడ్డి రాజశేఖరరెడ్డి, ఆ డబ్బు ఎప్పుడు బ్యాంకు నుంచి విత్ డ్రా చేశారు? ఎవరు చేశారో తేల్చాలంటూ కోర్టును అభ్యర్థించడంతో సిట్ ఇరకాటంలో పడిందని అంటున్నారు. మద్యం స్కాంపై విచారణ చేస్తున్న సిట్ అధికారులు ప్రధాన నిందితుడు కేసిరెడ్డి రాజశేఖరరెడ్డికి చెందినదిగా చెబుతున్న రూ.11 కోట్లు అక్కడికి ఎలా వచ్చిందన్న విషయం తేల్చడమే పెద్ద సమస్యగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఏ40 వరుణ్ పురుషోత్తం వాంగ్మూలం ప్రకారం ఆ డబ్బు నిందితుడిదేగా ఏసీబీ చెబుతున్నా, నిందితుడు లేవనెత్తిన ప్రశ్నలతో కేసు విచారణ కీలక మలుపు తిరగినట్లుగా చెబుతున్నారు.సిట్ ఆరోపణలను ఖండిస్తూ నిందితుడు కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ లో కీలక విషయాలను ప్రస్తావించినట్లు చెబుతున్నారు. అందులో ప్రధానమైనది 2024 జూన్ లో రూ.11 కోట్లను తాను దాచాను అనడంలో వాస్తవం లేదని చెప్పడంతోపాటు ఆ నోట్ల కట్టల బ్యాచ్ నంబర్లను వీడియోగ్రఫీ తీయడంతో ఎప్పుడు మార్కెటులోకి విడుదల చేశారో రిజర్వ్ బ్యాంకు ఇండియాతో నిగ్గు తేల్చాలని ఏసీబీ కోర్టులో రాజ్ కసిరెడ్డి తరపు న్యాయవాదులు పిటిషన్ వేశారు. ఆ నోట్ల కట్టలపై నంబర్ల ఆధారంగా డబ్బును ఎప్పుడు, ఎవరు, ఎక్కడ డ్రా చేశారో తేల్చొచ్చని రాజ్ కేసిరెడ్డి పట్టుబట్టారు. రాజ్ కేసిరెడ్డి తరపు న్యాయవాదుల వాదనతో కోర్టు ఏకీభవించింది. ఆ పని చేయాలని సిట్ ను ఆదేశించింది.

# పాకిస్థాన్‌పై ట్రంప్ ప్రేమ.. కారణం ఇదేనా?





**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల పాకిస్థాన్‌ను పొగడటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గతంలో ఆయన భారత్‌కు అనుకూలంగానూ, పాకిస్థాన్‌కు వ్యతిరేకంగానూ మాట్లాడిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఇప్పుడు పాకిస్థాన్‌పై ఆయన ప్రదర్శిస్తున్న సానుకూల వైఖరి వెనుక ఒక కీలకమైన ఆర్థిక ఒప్పందం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

**WLF-పాకిస్థాన్ ఒప్పందం**

2025 మే నెలలో పాకిస్థాన్ క్రిప్టో కౌన్సిల్ – అమెరికాకు చెందిన వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్ మధ్య ఒక ముఖ్యమైన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రధాన ఉద్దేశ్యం పాకిస్థాన్‌లో బ్లాక్‌చైన్ టెక్నాలజీని , డిజిటల్ ఫైనాన్స్ వ్యవస్థను అభివృద్ధి చేయడం. ఈ ఒప్పందం ద్వారా పాకిస్థాన్ క్రిప్టో రంగంలో ముందుకు వెళ్లేందుకు మార్గం సుగమం అవుతుందని భావిస్తున్నారు.

**ట్రంప్ కుటుంబానికి లాభదాయకమైన ఒప్పందం**

ఈ ఒప్పందానికి ట్రంప్‌కు ఉన్న సంబంధం ఇక్కడే ఉంది. WLF కంపెనీలో ట్రంప్ కుమారులు ఎరిక్ ట్రంప్, డొనాల్డ్ ట్రంప్ జూనియర్ , ఆయన అల్లుడు జారెడ్ కుష్నర్‌లకు కలిపి దాదాపు 60 శాతం వాటా ఉంది. ఈ ఒప్పందం అమలులోకి వచ్చి WLF లాభపడితే, ట్రంప్ కుటుంబం నేరుగా ఆర్థికంగా లాభపడుతుంది.

**వ్యాపార ప్రయోజనాల కోసమే పాకిస్థాన్‌పై ప్రేమ?**

గతంలో విమర్శించిన దేశంపై ట్రంప్ ఇప్పుడు సానుకూల వైఖరిని ప్రదర్శించడం వెనుక వ్యాపార ప్రయోజనాలే ప్రధాన కారణమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రాజకీయ వ్యూహం కంటే, ఈ ఆర్థిక లాభాలే ట్రంప్ వైఖరిని మార్చి ఉండవచ్చని వారు విశ్లేషిస్తున్నారు.

**భారత్‌కు ఒక పరోక్ష హెచ్చరిక?**

భారతదేశం రష్యాతో చమురు ఒప్పందాలు చేసుకున్న సమయంలో అమెరికా ఆంక్షలు ఎదుర్కొంటున్న వేళ, ట్రంప్ పాకిస్థాన్‌ను ప్రశంసించడాన్ని ఒక హెచ్చరికగా చూడవచ్చని కొందరు భావిస్తున్నారు. ట్రంప్ మళ్లీ అధ్యక్ష పదవికి పోటీ పడుతున్న ఈ సమయంలో ఈ డిజిటల్ ఒప్పందం ఆయనకు మరో వాణిజ్యపరమైన ఆధారాన్ని అందించవచ్చు. వ్యక్తిగత ఆర్థిక లాభాలు రాజకీయ వైఖరిని ప్రభావితం చేస్తున్నాయా అనేది ఇప్పుడు సమాధానం కోసం ఎదురు చూస్తున్న ప్రశ్న.

# మాజీ సీఎం జగన్ అరెస్టు.. కేంద్ర మంత్రి కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ లిక్కర్ స్కాంపై విచారణ కీలక మలుపులు తిరుగుతోంది. దాదాపు 40 మంది నిందితులను గుర్తించిన ప్రత్యేక దర్యాప్తు అధికారులు ఇప్పటికే 12 మంది నిందితులను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఇందులో వైసీపీ కీలక నేతలు కూడా ఉన్నారు. అయితే లిక్కర్ స్కాంలో అంతిమ లబ్ధిదారుగా భావిస్తున్న మాజీ సీఎం జగన్ అరెస్టుపై అధికార కూటమికి చెందిన కేంద్ర మంత్రి చేసిన వ్యాఖ్యలు కీలకంగా మారాయి. లిక్కర్ స్కాంపై దర్యాప్తు చేస్తున్న సిట్ కోర్టులో దాఖలు చేసిన చార్జిషీటులో మాజీ సీఎం జగన్ పేరును ప్రస్తావించింది. దీంతో ఆయన అరెస్టుపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఇదే విషయాన్ని మీడియా కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన జగన్ అరెస్టుపై ప్రభుత్వ ఆలోచనను స్పష్టం చేశారు. రూ.3,500 కోట్ల మేర ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని లిక్కర్ స్కాంపై ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ స్కాంపై మాట్లాడిన కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఏపీ లిక్కర్ స్కాం అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమేనని చెప్పారు. ఏ ఆధారాలు లేకుండానే పార్లమెంటు సభ్యుడిని అరెస్టు చేయరు కదా? అని ఎదురు ప్రశ్నించిన కేంద్రమంత్రి చంద్రశేఖర్ ఆధారాలు లభించగానే బిగ్ బాస్ ను సైతం అరెస్టు చేస్తారని స్పష్టం చేశారు. దీంతో లిక్కర్ కేసులో బిగ్ బాస్ గా ప్రచారం జరుగుతున్న మాజీ సీఎం జగన్ అరెస్టుకు ఇంకా ఆధారాలు లభించలేదా? అన్న చర్చ మొదలైంది.

ఏపీ లిక్కర్ స్కాంలో ప్రతిపక్ష వైసీపీ పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయిందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రధానంగా మాజీ సీఎం జగన్ కు కుడి, ఎడమ భుజాలుగా భావిస్తున్న ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి అరెస్టుతో జగన్ కు కష్టాలు చుట్టుముట్టినట్లేనని ప్రచారం జరిగింది. అయితే తొలి చార్జిషీటులో లిక్కర్ స్కాంలో వసూలు చేసిన కమీషన్ డబ్బు మాజీ సీఎం జగన్ కు అందినట్లు సిట్ ప్రస్తావించింది. అయితే దీనికి సంబంధించిన పూర్తి ఆధారాలు సిట్ వద్ద ఉన్నాయా? లేవా? అన్నది మాత్రం స్పష్టం కాలేదు. ఇదే సమయంలో జగన్ పాత్రకు సంబంధించి ఆధారాలు ఉంటే ఆయనను నిందితుడిగా చేర్చేవారని అంటున్నారు. మరోవైపు కేంద్ర మంత్రి పెమ్మసాని వ్యాఖ్యలను పరిశీలిస్తే జగన్ పాత్రపై సిట్ ఇంతవరకు ఎలాంటి ఆధారాలు సేకరించలేదన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చెప్పిన ప్రకారం జగన్ అరెస్టు ఇప్పట్లో ఉండదనే విషయం అర్థమవుతోందని అంటున్నారు.

# బిగ్ బ్రేకింగ్... అత్యాచారం కేసులో మాజీ ప్రధాని మనవడుకి జీవిత ఖైదు!




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన కేసులో హాసన మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణను కోర్టు దోషిగా తేల్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో శిక్షను ఈ రోజు వెల్లడిస్తానని తెలిపింది. ఈ క్రమంలో తాజాగా ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు పడింది. ఈ మేరకు బెంగళూరులోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి సంతోశ్ గజానన హెగ్డే తీర్పు వెల్లడించారు!

అవును... ఇంట్లో పనిమనిషిపై పదే పదే అత్యాచారానికి పాల్పడినట్లు నమోదైన కేసులో మాజీ ప్రధాని దేవె గౌడ మనవడు, మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ దోషిగా తేలిన నేపథ్యంలో తాజాగా శిక్ష ఖరారైంది. ఇందులో భాగంగా... అతనికి జీవిత ఖైదు పడింది. రూ.10 లక్షల జరిమానాను కోర్టు విధించింది. ఇదే సమయంలో.. బాధితురాలికి రూ.7లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించింది.

కాగా... హొళెనరసీపురలోని రేవన్న కుటుంబానికి చెందిన ఫామ్ హౌస్ లో ఇంటి పనిమనిషిగా పనిచేస్తున్న మహిళ (47).. 2021 నుండి ప్రజ్వల్ రేవణ్ణ తనపై పదే పదే అత్యాచారం చేశాడని 2024 ఏప్రిల్ 28న పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో వీడియో రికార్డ్ చేసి, ఈ వ్యవహారం గురించి ఎవరికైనా చెబితే వాటిని బయట పెడతానని బెదిరించాడని ఆరోపించారు!

అతడి ఫోన్ లో 2,000కు పైగా వీడియోలు ఉన్నాయని దర్యాప్తు అధికారులు గుర్తించారు. అనంతరం మరికొన్ని అత్యాచార కేసులు ప్రజ్వల్ పై నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రజ్వల్ విదేశాలకు వెళ్లిపోయారు. అయితే.. కుటుంబసభ్యుల హెచ్చరికతో చివరకు పోలీసుల ఎదుట లొంగిపోయారు. అప్పటి నుంచి విచారణ కొనసాగుతోంది.

ఈ క్రమంలో 14 నెలలుగా ప్రజ్వల్ జైల్లో విచారణ ఖైదీగా ఉన్నాడు. ఈ నేపథ్యంలో... అతడిని దోషిగా తేలుస్తూ ఆగస్టు 1న కోర్టు తీర్పు ప్రకటించింది. ఆ సమయలో తనకు తక్కువ శిక్ష వేయాలంటూ న్యాయమూర్తిని ప్రజ్వల్ వేడుకున్నాడు.. బిగ్గరగా ఏడ్చాడు.. కన్నీరుమున్నీరుగా విలపించాడు.. న్యాయస్థానం నుంచి బయటకు వచ్చిన అనంతరమూ వెక్కివెక్కి ఏడ్చాడు.బాధితురాలి తరపున ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బిఎన్ జగదీష్ స్పందిస్తూ... ఆమెపై పదే పదే అత్యాచారం చేసి, బ్లాక్ మెయిల్ చేశారని, లైంగిక వేధింపుల వీడియో చూసిన తర్వాత ఆమె ఆత్మహత్య చేసుకుని చనిపోవాలని కూడా భావించారని తెలిపారు. లైంగిక వేధింపుల వీడియోలు ప్రజ్వల్ క్రూరమైన మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయని మీడియాతో వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో... అతను సిట్టింగ్ ఎంపీ అని.. అతనికి చట్టం గురించి పూర్తిగా తెలుసని.. అయినప్పటికీ అలాంటి చర్యలకు పాల్పడ్డాడని.. అతను చాలా మంది మహిళల వీడియోలను రికార్డ్ చేసే అలవాటు ఉన్న నేరస్థుడని తెలిపారు!

## పట్టు దొరుకుతోంది: జైశ్వాల్, ఆకాష్ హాఫ్ సెంచరీలు..
# ఓవల్ టెస్టులో ఫేవరేట్స్‌గా టీమిండియా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ తో జరుగుతున్న ఐదో టెస్టులో టీమిండియా అద్భుతంగా పుంజుకుంది. ఓవల్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్ లో ఓటమి ఖాయమన్న దశ నుంచి ఇప్పుడు ఫేవరేట్స్ గా మారింది. రెండో రోజు బౌలింగ్ లో అదరగొట్టిన మన జట్టు.. రెండో ఇన్నింగ్స్ లో బ్యాటింగ్ లోనూ సత్తా చాటింది. మూడో రోజు లంచ్ సమయానికి 3 వికెట్ల నష్టానికి 189 పరుగులు చేసింది. గ్రీజ్ లో ఓపెనర్ జైశ్వాల్ (85), కెప్టెన్ గిల్ (11) ఉన్నారు. ప్రస్తుతం రెండో ఇన్నింగ్స్ లో ఇండియా ఆధిక్యం 166 పరుగులకు చేరింది. ఇంగ్లాండ్ బౌలర్లలో అట్కిన్సన్, టంగ్, ఓవర్టన్ లకు తలో వికెట్ దక్కింది.

**అదరగొట్టిన ఆకాష్, జైశ్వాల్:**

రెండు వికెట్ల నష్టానికి 75 పరుగులతో మూడో రోజు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇండియా తొలి సెషన్ లో 114 పరుగులు రాబట్టుకుంది . ఈ సెషన్ లో ఇంగ్లాండ్ కేవలం ఒక వికెట్ మాత్రమే తీయగలిగింది. ఆరంభం నుంచి నైట్ వాచ్ మెన్ ఆకాష్ దీప్ ఒక ఎండ్ లో వేగంగా ఆడితే.. మరో ఎండ్ లో జైశ్వాల్ ఆచితూచి ఆడాడు. ఈ క్రమంలో ఆకాష్ తన టెస్ట్ కెరీర్ లో తొలి హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. చూస్తుండగానే వీరి భాగస్వామ్యం 100 పరుగులు దాటింది. మూడో వికెట్ కు జైశ్వాల్, ఆకాష్ దీప్ జోడీ 107 పరుగులు జోడించడం విశేషం. లంచ్ కు ముందు ఎట్టకేలకు ఇంగ్లాండ్ ఆకాష్ దీప్ వికెట్ తీసి ఊరట పొందింది.

ఓవర్టన్ బౌలింగ్ లో షార్ట్ కవర్స్ లో క్యాచ్ ఇచ్చి 66 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఔటయ్యాడు. తర్వాత వచ్చిన గిల్, జైశ్వాల్ లంచ్ కు ముందు మరొక వికెట్ పడకుండా సెషన్ ను ముగించారు. రెండో సెషన్ లో టీమిండియా పట్టు బిగిస్తే భారీ ఆధిక్యం సాధించి మ్యాచ్ పై పట్టు బిగించే అవకాశం ఉంది. మరోవైపు ఇంగ్లాండ్ కు కూడా రెండో సెషన్ చాలా కీలకంగా మారింది. ప్రధాన ఫాస్ట్ బౌలర్ క్రిస్ వోక్స్ లేకపోవడంతో ఇంగ్లాండ్ కు పెద్ద ఎదురు దెబ్బ తగలనుంది. తొలి ఇన్నింగ్స్ లో ఇండియా 224 పరుగులకు ఆలౌట్ అయితే.. ఇంగ్లాండ్ 247 పరుగులు చేసింది.

# రోహిత్ శర్మ బిగ్ సర్‌ప్రైజ్.. ఓవల్ టెస్టుకు వచ్చిన హిట్ మ్యాన్

**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా మాజీ టెస్ట్ కెప్టెన్ రోహిత్ శర్మ ఓవల్ టెస్ట్ కు వచ్చాడు. అయితే మ్యాచ్ ఆడడానికి అనుకుంటే పొరపాటే. ఇంగ్లాండ్ తో జరుగుతున్న చివరి టెస్ట్ మ్యాచ్ చూడడానికి హిట్ మ్యాన్ హాజరయ్యాడు. భారత వన్డే కెప్టెన్ రోహిత్ శనివారం (ఆగస్టు 2) ఉదయం లండన్‌లోని ది ఓవల్‌లో కనిపించి ఫ్యాన్స్ ను సర్ ప్రైజ్ చేశాడు. మూడో రోజు ఆటకు వచ్చిన రోహిత్.. చాలా సింపుల్ డ్రెస్ వేసుకొని.. కూలింగ్ గ్లాస్ పెట్టుకొని రిలాక్స్‌గా మ్యాచ్ ఎంజాయ్ చేస్తూ కనిపించాడు. గ్రౌండ్ లో ఉన్న ప్రేక్షకులు హిట్ మ్యాన్ కు చప్పట్లు కొడుతూ ఆహ్వానించారు. చివరిసారిగా టీమిండియా ఇంగ్లాండ్ లో టెస్ట్ సిరీస్ కోసం పర్యటించినప్పుడు ఇదే గ్రౌండ్ లో రోహిత్ శర్మ సెంచరీ కొట్టడం విశేషం. తొలి ఇన్నింగ్స్ లో 11 పరుగులే చేసినా.. రెండో ఇన్నింగ్స్ లో 14 ఫోర్లు, సిక్సర్ తో 127 పరుగులు చేసి తన టెస్ట్ కెరీర్ లో వన్ ఆఫ్ ది బెస్ట్ ఇన్నింగ్స్ ఆడాడు. ఈ సిరీస్ లో భాగంగా ఇది నాలుగో టెస్ట్. ఈ మ్యాచ్ లో టీమిండియా 157 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రోహిత్ శర్మకు దక్కింది. తనకు అద్భుత తీపి జ్ఞాపకాలు ఉన్న రోహిత్ శర్మ మ్యాచ్ చూస్తూ కనిపించడం సోషల్ మీడియాలో నెటిజన్స్ ను ఆకట్టుకుంటుంది.



టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్ శర్మ ప్రస్తుతం వన్డేల్లో మాత్రమే ఆడుతున్నాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే.. మూడో రోజు లంచ్ సమయానికి ఇండియా 3 వికెట్ల నష్టానికి 189 పరుగులు చేసింది. గ్రీజ్ లో ఓపెనర్ జైశ్వాల్ (85), కెప్టెన్ గిల్ (11) ఉన్నారు. ప్రస్తుతం రెండో ఇన్నింగ్స్ లో ఇండియా ఆధిక్యం 166 పరుగులకు చేరింది. ఇంగ్లాండ్ బౌలర్లలో అట్కిన్సన్, టంగ్, ఓవర్టన్ లకు తలో వికెట్ దక్కింది. తొలి ఇన్నింగ్స్ లో ఇండియా 224 పరుగులకు ఆలౌట్ అయితే.. ఇంగ్లాండ్ 247 పరుగులు చేసింది.

# ఢిల్లీ నుంచి సొంత నగరానికి: చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో చేరనున్న రూ. 11 కోట్ల బౌలర్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఢిల్లీ క్యాపిటల్స్ ఫాస్ట్ బౌలర్ నటరాజన్ ఐపీఎల్ 2026 లో తమ జట్టును వీడే అవకాశం ఉందనే ఊహాగానాలు చెలరేగుతున్నాయి. ట్రేడ్ ద్వారా ఈ టీమిండియా పేసర్ చెన్నై సూపర్ కింగ్స్ కు కి మారే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఇందుకు కారణం కూడా లేకపోలేదు. శనివారం (ఆగస్టు 2) చెన్నైలోని %జూఖ% అకాడమీలో నటరాజన్ ప్రాక్టీస్ చేస్తూ కనిపించాడు. నటరాజన్ కూడా తమిళ నాడు కావడంతో ఈ వార్తలకు మరింతగా బలం చేకూరింది. ఐపీఎల్ 2025 లో ఢిల్లీ జట్టు నటరాజన్ పై పెద్దగా ఆసక్తి చూపించకపోవడంతో ట్రేడింగ్ లో చెన్నై జట్టుకు వచ్చినా పెద్దగా ఆశ్చర్యం లేదు.

2025 ఐపీఎల్ మెగా ఆక్షన్ లో నటరాజన్ ను ఢిల్లీ క్యాపిటల్స్ రూ.10.75 కోట్లకు దక్కించుకుంది. గత సీజన్ లో సన్ రైజర్స్ తరపున ఆడిన నట్టూ.. ఈ సారి క్యాపిటల్స్ కు వెళ్లడంతో ఆ ఆజట్టు బౌలింగ్ దుర్బేధ్యంగా మారింది అనుకున్నారు. కానీ కట్ చేస్తే అసలు నటరాజన్ ను ఎందుకు కొన్నారో అర్ధం కావడం లేదు. ఐపీఎల్ 2025లో నటరాజన్ కు తీవ్ర నిరాశ ఎదురైంది. రూ.10.75 కోట్ల భారీ ధరకు ఢిల్లీ దక్కించుకున్న సీజన్ మొత్తంలో రెండే మ్యాచ్ లు ఆడాడు. యార్కర్ల వీరుడుగా పేరున్న ఈ తమిళ నాడు పేసర్ ను బెంచ్ మీద కూర్చోబెట్టడం విమర్శలకు గురి చేసింది. ఢిల్లీ 2025 సీజన్ లో తొలి తొమ్మిది మ్యాచ్ ల్లో నటరాజన్ కు ఒక్క మ్యాచ్ లో ఆడే ఛాన్స్ ఇవ్వలేదు. మిచెల్ స్టార్క్, చమీర లాంటి ఫారెన్ ఫాస్ట్ బౌలర్లతో పాటు.. టీమిండియా పేసర్ ముకేశ్ చౌదరీ జట్టులో ఉన్నారు. అయితే ఢిల్లీ తమ ప్రారంభ మ్యాచ్ ల్లో నటరాజన్ కు కాకుండా మోహిత్ శర్మకు ఎక్కువగా అవకాశాలు ఇస్తూ వచ్చింది. అతను పెద్దగా రాణించలేకపోయాడు. ఆ తర్వాత మోహిత్ స్థానంలో నటరాజన్ కు ఛాన్స్ ఇవ్వకుండా చమీరను తుది జట్టులో తీసుకొచ్చారు. 2017లో పంజాబ్ కింగ్స్‌తో ఐపీఎల్ అరంగేట్రం చేసిన నటరాజన్ ఆ సీజన్‌లో ఆరు మ్యాచ్‌లు ఆడాడు. 2018, 2019 ఎడిషన్‌కు దూరమైన ఈ తమిళనాడు పేసర్ ఆ తర్వాత ఐదు సీజన్ ల పాటు సన్ రైజర్స్ జట్టులో ఉన్నాడు. ఐపీఎల్ 2025 సీజన్ లో ఢిల్లీ క్యాపిటల్స్ సొంతం చేసుకుంది.



# దేవర నాయక.. కింగ్ డమ్ ఎలా అయ్యింది..?

యాషికా ఆనంద్ డ్రామా హింట్‌తో అద్భుతమైన లుక్‌ను పంచుకున్నారు





క్రిస్టల్ డిసౌజా యొక్క గ్లామరస్ లుక్ అభిమానులను మంత్రముగ్ధులను చేస్తుంది



విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్ లో వచ్చిన కింగ్ డమ్ సినిమా థియేటర్ లో సందడి చేస్తుంది. రౌడీ ఫ్యాన్స్ సూపర్ డూపర్ అనేస్తున్న ఈ సినిమా వసూళ్లు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఐతే విజయ్ ఈమధ్య కాలంలో వచ్చిన సినిమాలతో పోలిస్తే ఇది బెటర్ అనిపిస్తుంది. కింగ్ డమ్ కమర్షియల్ మీటర్ లో చిత్ర యూనిట్ హిట్ అనే చెబుతున్నారు. కానీ ఆడియన్స్ రియాక్షన్ మాత్రం వేరేలా ఉంది. ఐతే కింగ్ డమ్ సినిమా రిలీజ్ తర్వాత కూడా ప్రమోట్ చేస్తున్నారు విజయ్ దేవరకొండ, నాగ వంశీ.

**జెర్సీ సినిమాలో రైల్వే స్టేషన్ సీన్ లానే..**

లేటెస్ట్ గా ఒక స్పెషల్ చిట్ చాట్ లో పాల్గొన్నారు. ఈ టైం లో సినిమా గురించి చాలా విషయాలు షేర్ చేసుకున్నారు విజయ్. జెర్సీ సినిమాలో రైల్వే స్టేషన్ సీన్ లానే జైల్లో సీన్ కంపేర్ చేస్తున్నారన్న దానికి సమాధానం ఇస్తూ. తన అన్న తన దగ్గరకు రావాలి.. అతను వెళ్లకూడదు తనే దగ్గరకు రావాలి. అది ఎలా అందుకే కావాలని ఫైట్ చేస్తాడు.. ఇంకా రండి రా అంటూ అరుస్తాడు. అది కట్ చేశారు.. ఆ ఎమోషన్ లో అలా బిగ్గరగా అరుస్తాడు. దానికి జెర్సీ సీన్ కి ఎలాంటి సంబంధం లేదని అన్నాడు విజయ్. ఇక ఇదే క్రమంలో కింగ్ డమ్ సీక్వెల్స్ పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. కింగ్ డమ్ 2 ఉంటుంది.. అంతేకాదు కింగ్ డమ్ ప్రీక్వెల్ కూడా ఉంటుందని అన్నాడు. కింగ్ డమ్ లో 1920 స్టోరీ ఉంది కదా అది ప్రీక్వెల్ గా వస్తుందని అన్నారు విజయ్ దేవరకొండ. అంతేకాదు ముందు ఈ సినిమాకు దేవర నాయక అనే టైటిల్ అనుకున్నాం కానీ ఎన్టీఆర్ దేవర రావడం వల్ల అది కాస్త కింగ్ డం గా మార్చామని అన్నాడు విజయ్ దేవరకొండ.

**కింగ్ డం ఒకటి రెండు కాదు ఏకంగా 3 సినిమాలు..**

సో కింగ్ డమ్ ఒకటి రెండు కాదు ఏకంగా 3 సినిమాలన్న మాట. ఐతే రిలీజ్ ముందు గౌతమ్ తిన్ననూరిని ప్రమోషన్స్ లో ఇన్వాల్వ్ చేయలేదు.

ఆఫ్టర్ రిలీజ్ కూడా గౌతం ఎక్కడ కనిపించలేదు. మరి ఎందుకు గౌతమ్ సినిమా తీసి ఇలా ప్రేక్షకుల ముందుకు రాకుండా ఉంటున్నాడని ఆడియన్స్ అడుగుతున్నారు. కింగ్ డమ్ సినిమాలో భాగ్య శ్రీ బోర్స్ హీరోయిన్ గా నటించింది. సినిమాలో ఆమెకు తక్కువ సీన్స్ పడాయి. ఆమె ఉన్న హృదయం లోపల సాంగ్ కూడా లెంగ్త్ ఇష్యూ, సినిమా ఫ్లో మిస్ అవుతుందని లేపేశారు మేకర్స్.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com